నవతెలంగాణ
జాతీయ



వైద్యుల దినోత్సవం
డాక్టర్స్ డే


ప్రత్యేక అనుబంధం సోమవారం | 01 జులై | 2024 | ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా

ప్రాణ ప్రధాత... వైద్యుడు

- ప్రాథమిక చికిత్స మొదలు ప్రాణాలు కాపాడే వరకు
- డాక్టర్ సేవలు మరవలేని
- డాక్టర్స్ డే దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

అమ్మ మనకు జన్మనిజ్తే...వ్యాదుల నుంచి కాపాడి డాక్టర్లు మనకు పునర్జన్మనిస్తారు.అలాంటి వ్యక్తులు మన జీవితంలో ముఖ్యం.పురాతన కాలం నుంచి వైద్యుల పాత్ర వెలకట్టలేనిది. ఆదిమ కాలంలో అడవిలో ఉన్న రుషులు, తాత్విక వెత్తలు పరిశోధన ద్వారా ఔషద మూలికల ద్వారా రోగాలను నయం చేసేవారు.అక్కడ మొదలైనా పరిశోధన నేడు గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధులను శస్త్ర చికిత్సల ద్వారా నయం చేయగలుగుతున్నారు. ప్రమాదాలు జరిగితే చావు కోరల్లోకి వెల్లిన బాదితులను ఆధునిక చికిత్సల ద్వారా ఆపరేషన్ చేసి మళ్లీ జీవం పోస్తున్నారు. ఇంతటి మహత్తర శక్తి కల్గిన డాక్టర్లకు మనం ఇచ్చే నిజమైన గౌరవమే ఈ డాక్టర్ల దినోత్సవంగా చెబుతాం. ముఖ్యంగా డాక్టర్ దగ్గర అబద్ధం ఆడకుండా నిజం చెబితే సంపూర్ణమైన వైద్యం అందుతోంది. డాక్టర్స్ డేను మొదట 1991లో జరుపుకున్నాము. పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బీసీ రాయ్ 1882 జులై ఒకటిన జన్మించారు. ఆయన గౌరవావర్థం ఈరోజును డాక్టర్సడేగా జరుపుకుంటాం. ఆయన సర్వీసులో లక్షలాది మందికి ఉచితంగా వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడిన దాతగా ఆయనను మనం ఈరోజు గౌరవ సూచికంగా జరుపుకుంటాం.




వైద్యో నారాయనో హరి అన్న మాట ఊరికే రాలేదు. ఆధునిక కాలంలో మారిన జీవిత కాలగమణంలో అంతుచిక్కని వ్యాధుల నుంచి కాపాడటంలో డాక్టర్లకు మించిన వారు మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు. ఎంతటి బయంకరమైన వ్యాధులైనా ..పరీక్షల ద్వారా బయటకు లాగి చికిత్స చేసి ప్రజల ప్రాణాలను కాపాడుతారు.ముఖ్యంగా 2019లో వచ్చిన కరోనా బీబత్సం నుంచి ప్రజలను కాపాడింది డాక్టర్లే అన్నది నగ్నసత్యం. మరణానికి చేరువైన వారిని పరిపూర్ణ ఆరోగ్య వంతులనుగా తీర్చి కుటుంబాలు రోడ్డున పడకుండా చేయడంలో వారు చేస్తున్న శ్రమకు వెల కట్టలేనిది. వైద్యం వ్యాపారంగా మారి చికిత్సలకు లక్షలు ఖర్చు అవుతున్న తరుణంలో ... ప్రాణాలు దక్కితే చాలు ఖర్చు ఎంతైనా పరవాలేదని బాదితులు ఆస్పత్రుల వైపు పరుగులు పెడుతున్నారు. డాక్టర్లకు ఇంతటి ప్రాధాన్యత కల్గినందుకే జులై మొదటి తేదీన డాక్టర్ల రోజుగా అంతర్జాతీయంగా జరుపుకోవడం అనవాయితీగా మారింది.

డాక్టర్లకు కష్టాలు ఉంటాయి. సమాజం గుర్తించాలి
డాక్టర్, రఘునందన్‌రెడ్డి,
చిన్న పిల్లల వైద్యులు, మహబూబ్‌నగర్

విశాల సమాజంలో ప్రజలు అనేక సమస్యలు ఎదురుకుంటున్నారు. అందులో అనారోగ్యాల బారిన పడిన ప్రజల గురించి మొదటిది. ముఖ్యంగా ప్రాణాలు కాపాడే వైద్యుల పట్ల జరుగుతున్న చెడు ప్రచారం సమంజసం కాదు. పెరుగున్న ధరలు అవసరాలు తధితర అంశాలను దృష్టిలో పెట్టుకొని వైద్యం ఖరీదుగా మారింది.అయితే పెరుగతున్న ధరల గురించి ఎవరూ... మాట్లాడరు.కాని వైద్యకోసం అయ్యే ఖర్చు గురించి మాట్లాడుతారు. ప్రతి రంగాన్ని పరిశీలించండి.నాలుగు ఏళ్లలో ఏయే రంగానికి ఎంత మోతాదులో ధరలు పెరిగాయో చూడండి. అదే స్థాయి కంటే వైద్యంకు ఎక్కువ ఏమీ పెరగలేదు. వైద్య రంగాన్ని వైద్య రంగాంగానే చూడాలి తప్ప మిగితా వాణిజ్య వ్యాపార రంగంగా చూడరాదు.







మార్కెట్ చైర్మన్ కోసం కాంగ్రెస్‌లో కుమ్ములాట..?

- ఎస్సీ రిజర్వుడు కేటాయింపు
- అచ్చంపేటలో హాట్ టాపిక్‌గా మార్కెట్ చైర్మన్ పదవి



నవతెలంగాణ-అచ్చంపేట

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సీలకు రిజర్వుడు ప్రకటించారు. ఎమ్మెల్యే తర్వాత ప్రోటోకాల్ కలిగిన ప్రాధాన్యత కలిగిన పోస్ట్ మార్కెట్ చైర్మన్. దీంతో చైర్మన్ పోస్టుకు పలువురు పోటీ పడుతున్నారు. గత 15ఏళ్లుగా అధికారం లేకుండా పోయింది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలుపొందారు. దీంతో నామినేటెడ్ పదవుల పైనా కొందరు ఆశతో ఎదురుచూస్తున్నారు. వాస్తవానికి పార్లమెంటు ఎన్నికలు ఉండడంతో నామినేటెడ్ పదవులు భర్తీ చేయడంలో కొంత ఆలోచన జరిగింది. పార్లమెంటు సభ్యులలో పార్లమెంట్ అభ్యర్థి గెలవడం మరింత ధైర్యం, భరోసా కలిగింది. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన నాయకులకు, పార్టీలు మారకుండా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేసిన నాయకులకు మార్కెట్ చైర్మన్ ఇస్తే బాగుంటుందని కాంగ్రెస్ పార్టీలో కొందరు సీనియర్ నాయకులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. కానీ దానికి భిన్నంగా ఎవరి దగ్గర డబ్బులు అధికంగా ఉంటే వారికి కేటాయించే విధంగా ఆలోచనలు జరుగుతున్నాయనేది కొందరు కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. వేలం పాటలో పాడినట్లు నామినేటెడ్ పదవులకు వేలంపాట నిర్వహించే విధంగానే డబ్బులు ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తున్నారని, మండల స్థాయిలో పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు, నాయకులు ఎక్కడ పోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి విధానం ఎప్పుడు లేదని కొందరు సీనియర్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు అనంతరం నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాట జరుగుతుంది. వర్గ భేదాలు ఏర్పడ్డాయి. మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్, ఉమామహేశ్వరం దేవస్థానం కమిటీ చైర్మన్, పాలసీతిలీకరణ కమిటీ చైర్మన్, ఇలా మరికొన్ని నామినేట్ పదవులు ఉన్నప్పటికీ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ప్రధాన డిమాండ్ ఉంది. ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గంలో మార్కెట్ చైర్మన్ పదవి మళ్ళీ ఎస్సీలకు ఎలా రిజర్వుడు కేటాయిస్తారని కొందరు నాయకులు ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్నారు. మార్కెట్ చైర్మన్ రెడ్డి ఇతర సామాజిక వర్గానికి చెందినవారైతే తన మాట ఎవరూ లెక్క చేయరని ఎమ్మెల్యేనే మార్కెట్ చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వు చేయించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా మరోపక్క మార్కెట్ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలని మరికొందరు ఎమ్మెల్యేపై ఒత్తిడి తెస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

మార్కెట్ చైర్మన్ పదవికి ఉప్పునుంతలకు చెందిన చింతగాళ్ళ శ్రీను, అచ్చంపేట నుంచి అంతటి మల్లేష్ అదే విధంగా బల్మూర్ లింగాల నుంచి మరో ఇద్దరు పోటీ పడతున్నట్లు తెలుస్తుంది. మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కట్ట అనంతరెడ్డి కీలక పాత్ర ఉంది.

బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు వారు ఎన్ని ప్రలోభాలకు గురి చేసనప్పటికీ పార్టీ మారకుండా చూసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వంశీకృష్ణ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీకి 3,300 ఓట్లు మెజార్టీ తీసుకొచ్చారు. డబ్బులు ఉన్నవారికి నామినేటెడ్ పదవులు ఇచ్చుకుంటూ పోతే.. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తల నాయకులు ఎక్కడ పోవాలని ప్రశ్నిస్తున్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తుపెట్టుకుంటుందని సమావేశంలో గొప్పలు చెబుతారు కానీ పాటించడం లేదని పేరు చెప్పడానికి ఇష్టం లేని కొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దబ్బులున్నోళ్లకే.. నామినేటెడ్ పదవులు..



నేను 30ఏళ్లుగా కట్ట అనంత రెడ్డి సహకారంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్నాను. బీఆర్ఎస్ అధికా రంలో ఉన్నప్పుడు మమ్ములను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేశారు. అయినా భరించి, కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశాను. మార్కెట్ చైర్మన్ పదవి కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదు.

– చింతగాళ్ళ శ్రీను,
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి



నవతెలంగాణ-కందనూలు

ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పదవీ విరమణ పొందిన అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు సన్మానించారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ 33 సంవత్సరాల పాటు రెవిన్యూ శాఖలో డిప్యూటీ తహసిల్దార్ నుండి అదనపు కలెక్టర్ స్థాయి వరకు ప్రజల్లో మమేకమై చాలా గుర్తింపు తెచ్చుకుని అంకిత భవంతో పని చేశారని తెలిపారు. పదవీవిరమణ పొందుతున్న శ్రీనివాసులు పదవీవిరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. వారు ప్రజల సేవకై పని చేయాల్సి ఉంటుందని తెలిపారు.

అదనపు కలెక్టర్ కె.సీతారామారావు మాట్లాడుతూ శ్రీనివాసులు తన ఉద్యోగ బాధ్యతల్లో ఎంతో సేవ చేశారని కొని ఆడారు. జిల్లాలో అదన కలెక్టర్ స్థానిక సంస్థల బాధ్యతల నుండి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

జీహెచ్ఎంసీ అదనపు ప్రత్యేక కమిషనర్ వి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చీర్ల శ్రీనివాసులు తాను రెవిన్యూ శాఖలో ఒకే స్థాయి ఉద్యోగాల నుండి పని చేయడం, ప్రజలకు మెరువైన సేవలు అందించడం తోనే తమకు ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. కలెక్టరేట్ వివిధ జిల్లాల నుండి వచ్చిన అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసిల్దార్లు కలెక్టరేట్ సిబ్బంది, వారి ఆత్మీయులు చీర్ల శ్రీనివాసులు దంపతులను ఘనంగా సన్మానం చేశారు.

అంతకుముందు చీర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల సేవకే తను పని చేస్తానని, పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ప్రజల సేవకే తాను పనిచేసేందుకు ముందుకెళ్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన 33ఏళ్ల పాటు వివిధ హోదాల్లో పని చేసిన పనుల జ్ఞాపకాల ను పంచుకున్నారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నిర్మాణ స్థలాన్ని తాను ఆర్డిఓ ఉన్నప్పుడే కేటాయించాలని, తాను కలెక్టరేట్‌కు కేటాయించిన స్థలంలో నేడు పదవి విరమణ పొందడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య రక్షణలో ఆర్ఎంపీల సేవ గొప్పది

- నిరుపేద రోగులకు ఉచిత మందుల పంపిణీ
- మండల ఆర్ఎంపీల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై.వి.చలం



నవతెలంగాణ-తెలకపల్లి

పేద ప్రజల ఆరోగ్య రక్షణలో ఆర్ఎంపీలు చేస్తున్న సేవ ఎంతో గొప్పదని తెలకపల్లి మండల ఆర్ఎంపీల సంగం మండల గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై.వి.చలం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోనీ విమల్ కేర్ వెల్‌లో నవతెలంగాణతో మాట్లాడుతూ గత 30ఏళ్లుగా మండల పరిసర గ్రామాలలోని నిరుపేదలకు వైద్యం అందిస్తూ ఉచిత మందులను పంపిణీ చేస్తున్నానన్నారు. పేద ప్రజల రోగాలను నయం చేసే విషయంలో 24గంటలు ఆర్ఎంపీ వైద్యులు అందుబాటులో ఉండి అత్యవసర సమయాల్లో ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. నెలకు నాలుగు పర్యాయాలు పరిసర గ్రామాలలో పర్యటించి వృద్ధులకు అనారోగ్యానికి గురైన రోగులకు కావలసిన మందులను ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వం ఆర్ఎంపీల సేవలను గుర్తించాలని కోరారు. నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రజలకు కావాల్సిన ఆరోగ్య సూచనలను, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య రక్షణ విషయాలను ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రతి ఆర్ఎంపీ డాక్టర్స్ అందిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలకు సరైన సూచనలు చేయడంలో ఆర్ఎంపీల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న ఆర్ఎంపీల సేవలను ప్రభుత్వం జిల్లా వైద్య అధికారులు గుర్తించి ఆర్ఎంపీలకు చేయూతనిచ్చి మరింత ప్రోత్సహించాలని వారు కోరారు.

జులై 10న అఖిల భారత కోరికల దినాన్ని..

విజయవంతం చేద్దాం

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్



నవతెలంగాణ - నారాయణపేట

జులై 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న అఖిల భారత కోరికల దినాన్ని కార్మికవర్గం విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ పిలుపునిచ్చారు. మారన్నపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల మండల స్థాయి సమావేశంలో ఆదివారం ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. గత పది సంవత్సరాలుగా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం మళ్లీ కూటమి ద్వారా అధికారం చేపట్టిందని ఇప్పుడు అదే దూకుడుగా వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాట బాట పట్టారని తెలిపారు. యజమానులకు అనుకూలంగా కార్మికులకు ద్రోహం తలపెట్టే నాలుగు కార్మిక కోడ్లను నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో తీసుకొచ్చారని, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్పొరేట్ శక్తుల ఆశీర్వాదం పొందాలని చూస్తున్నారని, కార్మికుల స్వేదాన్ని పిల్చె కోర్పొరెట్లకు మేలు చేస్తున్నారని విమర్శించారు. కార్మికులకు చెల్లించే ఈపీఎఫ్ యజమానులు ఎగ్గొడితే వారికి విధించి జుర్మానాలను భారీగా తగ్గించిందని అన్నారు .కార్మిక హక్కులకై జిల్లావ్యాప్తంగా అన్నీ మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ ,ఆశ ,ఉపాధి క్షేత్ర సహాయకులు, సీనియర్ మేటి లు, వీఓఏ ,ఆర్పీ లు, గ్రామ పంచాయతీ, మున్సిపల్, హమాలి, భవన నిర్మాణ కార్మికులు తదితర రంగాల కార్మికులందరు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మరికల్ మండల మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షురాలు తిరుపతమ్మ , నాయకులు వెంకటేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహానికి ..

సొంత భవనం నిర్మించాలి

• కేవీపీఎస్ మండల కమిటీ

నవతెలంగాణ - అలంపూరు

అలంపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహానికి సొంత భవనం నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కేవీపీఎస్ అలంపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా బీసీ బాలుర వసతి గృహం అద్దె భవనంలో కొనసాగుతుందని, దీంతో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, స్నానపు గదులు లేకపోవడంతో ఆరు బయటకు పోతున్నారని, జిల్లా అధికారులు స్పందించి సొంత భవనం ఏర్పాటుకు నిధులు కేటాయించి, మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది విద్యార్థులకు రావాల్సిన ఆట వస్తువులు రావడం లేదని, వసతి గృహాలు తెరచి నేటికీ రెండు వారాలు గడుస్తున్న నోటుబుక్కులు విద్యార్థులకు ఇవ్వలేదన్నారు. విద్యార్థులకు హెయిర్ కటింగ్ కోసం ప్రభుత్వం 12 రూపాయలు ఇస్తుందని, ఒక విద్యార్థికి కటింగ్ ఖర్చు 80 రూపాయలు అవుతుందని, విద్యార్థులకు ఇస్తున్న కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సీఎం అయ్యాక కూడా వైద్యం చేయడం మానలేదు..



సర్జరీ కోసం ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే ఒక డాక్టర్ హడావుడిగా హాస్పిటల్ కి వచ్చి డ్రెస్ చేంజ్ చేసుకున్నారు. నేరుగా సర్జరీ బ్లాక్ లోకి వెళ్ళారు. అక్కడ వ్యక్తి గోడకు ఆనుకుని డాక్టర్ కోసం వెయిట్ చేస్తున్నాడు. డాక్టరును చూసిన వెంటనే కోపంగా "ఏంటి ఇంత ఆలస్యం..? నా కొడుకు ఇక్కడ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. నీకు కొంచెం కూడా బాధ్యత లేదా? ఇదే నీ బిడ్డ అయితే ఇంతే నింపాదిగా వస్తావా?" అని ప్రశ్నించాడు. దానికి డాక్టర్ నిర్లిప్తంగా ఓ నవ్వు నవ్వి " సారీ! నేను హాస్పిటల్లో లేను. బయట ఉన్నాను. ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే.. సాధ్యమయినంత త్వరగానే వచ్చాను. మీరు స్థిమిత పడండి.. నేను ఉన్నాను అని ఆ తండ్రికి ధైర్యం చెప్పి ఆపరేషన్ థియేటర్ వైపు .." ఆ తండ్రి ఇంకా కోపంతో "శాంత పడాలా? నీ కొడుక్కే ఇలా జరిగి ఉంటే.. నువ్వు శాంతంగా ఉండగలవా?" 'నేను చెయ్యవలసింది చేయటానికి ప్రయత్నిస్తాను ..అని డాక్టర్ ఆపరేషన్ థియేటర్ లోకి వెళ్లిపోయారు.డాక్టర్ కొన్ని గంటల తరువాత వచ్చి తండ్రితో " మీ కొడుకు ఇప్పుడు క్షేమం. అని చెప్పి.. , జాగ్రత్తగా చూసుకోండి అని నర్స్‌కి ఆయనతో చెప్పండి." అని.. ఆ తండ్రి నుంచి సమాధానం కోసం ఆగకుండా బయటకు గబగబా వెళ్ళిపోయాడు.ఆ తండ్రి నర్సుతో ఈ డాక్టర్ ఎందుకు అంత కఠినాత్ముడు. కొన్ని నిముషాలు కూడా ఆగకుండా వెళ్ళిపోయాడు అంటూ కోపంతో అన్నాడు.నర్స్ కొన్ని నిముషాల తరువాత ... కన్నీళ్ళతో "ఆ డాక్టర్ గారి కొడుకు నిన్ననే ఒక రోడ్ యాక్సిడెంటులో చనిపోయాడు. మేము ఆయనకి ఫోన్ చేసినప్పుడు.. శ్మశానంలో ఉన్నారు. మధ్యలో వచ్చి మీ కొడుక్కి ట్రీట్మెంట్ చేసి, మిగిలిన దహన సంస్కారాలు పూర్తి చెయ్యటానికి మళ్ళీ శ్మశానానికే వెళ్లారు" అని చెప్పింది. ఆయనే డాక్టర్ బీ.సీ.రాయ్. మన భాధ్యతలను మనం సక్రమంగా నిర్వర్తిస్తూ పోవడమే మన కర్తవ్యం అన్న గొప్ప సందేశం డాక్టర్ బీ.సీ.రాయ్ బీవితం.

నేషనల్ డాక్టర్స్ డే

కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత దేవుడిగా భావించేది వైద్యుడినే. ఇంతటి మహోన్నత స్థానం కలిగిన వైద్యుల సేవలను, అంకితభావాన్ని స్మరించుకోవడానికి ఏటా ఒక రోజంటూ ఉంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఏటా ఆ రోజున జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తోంది. దేశమంతా గర్వించే వైద్యుడిగా ఎదిగిన భారత రత్న, డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతి, వర్థంతి అయిన జూలై 1ను 1991వ సంవత్సరం నుంచి 'నేషనల్ డాక్టర్స్ డే'గా ప్రకటించింది. వృత్తిరీత్యా వైద్యుడైన డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లోనూ చక్రం తిప్పారు. ఆ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా విశేషమైన సేవలందించారు.

బెంగాల్ సీఎంగా..పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ (తూర్పు పాకిస్థాన్) విడిపోయిన కీలక సమయంలో (1948) బెంగాల్ సీఎం పదవిని ఆయన చేపట్టారు. సీఎం పదవికి ఆయన పేరును ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించింది. 1948 జనవరి 23 నుంచి 1962 జూలై 1 వరకు బెంగాల్ సీఎం పదవిలో బిధాన్ చంద్రరాయ్ కొనసాగారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న అవార్డు ప్రకటించారు. ఒక వైపు సీఎంగా ఉంటూనే.. మరోవైపు కోల్‌కతాలోని తన ఆస్పత్రిలోనూ వైద్యసేవలకు ఆయన అంకితమయ్యేవారు. రోజువారీగానే 1962 జూలై 1న (ఆయన పుట్టిన తేదీ కూడా ఇదే) తన ఆస్పత్రిలో వైద్య విధులను ముగించుకొని ఇంటికి వెళ్లిన చంద్రరాయ్ పుస్తకం చదువుతూనే తుదిశ్వాస విడిచారు.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో

రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బెంగాల్‌లో మలేరియా విస్తరిస్తోంది. కానీ క్వినైన్ అందుబాటులో లేదు. బ్రిటీష్ ఆర్మీ కోసం కొనుగోలు చేసిన క్వినైన్ మార్కెట్ నుండి అదృశ్యమైంది. అప్పుడు బిధాన్ రే చాటిమ్ చెట్టు ఆకులతో మాత్రలు తయారు చేయమని చెప్పాడు. ఇది క్వినైన్ లాగా పని చేస్తుంది. మలేరియా రోగులు కోలుకుంటారు. బిధాన్ రాయ్ సలహా మేరకు చాటిమ్ చెట్టు ఆకులతో తయారు చేసిన మలేరియా మాత్రలు తయారు చేయబడ్డాయి. ఈ కొత్త 'క్వినైన్'తో చాలా మంది అనారోగ్యంతో చికిత్స పొందారు.

గాంధీజీ కోరిక మేరకు

1933లో మహాత్మాగాంధీ నిరాహార దీక్షలో ఉన్నప్పుడు.. ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆ సమయంలో మహాత్మా గాంధీ బీసీ రాయ్‌తో మాట్లాడుతూ.. "నేను మీ చికిత్స ఎందుకు తీసుకోవాలి? మీరు నాలుగు వందల మిలియన్ల మంది నా దేశస్థులకు ఉచితంగా చికిత్స చేస్తారా?" అని అడిగారు. అందుకు బీసీ రాయ్ స్పందిస్తూ.. " లేదు గాంధీజీ.. నేను అందరికీ ఉచితంగా చికిత్స చేయలేకపోవచ్చు. కానీ ఇక్కడ నేను మోహన్‌దాస్ కరంచంద్ గాంధీకి చికిత్స చేయడం లేదు.. నా దేశంలోని నాలుగు వందల మిలియన్ల ప్రజలకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఆయనకు చికిత్స చేయడానికి వచ్చాను" అని చెప్పారు. కలకత్తా మేయర్‌గా ఉన్నప్పుడు బీసీ రాయ్.. ఉచిత విద్య, ఉచిత వైద్య సహాయం, నగరం యొక్క మెరుగైన పౌర సౌకర్యాలను విస్తరించారు. స్వాతంత్ర్యం అనంతరం ఆయనను బెంగాల్ ముఖ్యమంత్రిగా చేయాలని కాంగ్రెస్ భావించింది. కానీ బీసీ రాయ్ ఆ ప్రతిపాదనను తిరస్కరించారు. డాక్టర్‌గా కొనసాగాలనుకున్నారు. పాత్రికేయునిగా ఆయన సేవలు అందించారు. ఆ తర్వాత పెద్దల నిర్ణయంతో.. మనసు మార్చుకుని బెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. బీసీ రాయ్ తన చివరి రోజు వరకు వైద్యుడిగా బెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేస్తూనే ఉన్నారు. మరణించడానికి ముందే తన కలకత్తా ఇంటిని నర్సింగ్‌హోమ్ నిర్వహణ కోసం విరాళంగా ఇచ్చారు.

రాష్ట్ర అభివృద్ధిపై జ్యోతిబసుతో చర్చలు

రాజకీయంగా ఎన్ని విభేదాలున్నా రాష్ట్ర అభివృద్ధి విషయంలో బీసీ రాయ్ బెంగాల్ లెఫ్ట్ ఫ్రంట్ నేత జ్యోతిబసును ఇంటికి ఆహ్వానించి మరి చర్చించే వారు. ఒక ముఖ్యమంత్రి, ఒక విపక్ష నేత ఎలా ఉండాలో, ఎలా ఉంటే రాష్ట్ర అభివీద్ధి జరుగుతుందో వీరి సుహద్భావ చర్చలు తెలియజేశాయి. ఆ తర్వాత సీపీఐ(ఎం) అగ్రనాయకులు జ్యోతిబసు సుధీర్ఘకాలం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేశారు.

ఆయన వీలునామా

చంద్రరాయ్ వీలునామాను అనుసరించి ఆయన ఇంటిని నర్సింగ్ హోంగా మార్చి, దానికి వాళ్ల అమ్మ అఘోర్ కామినీ దేవి పేరు పెట్టారు. బిహార్ లోని పాట్నాలో ఉన్న తన ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయంతో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక ట్రస్టును కూడా ఏర్పాటుచేశారు. దానికి తొలి ట్రస్టీగా ప్రముఖ జాతీయవాది గంగాశరణ్ సింగ్ ను నియమించారు. బీసీ రాయ్ నేషనల్ అవార్డును కూడా1962లో ఏర్పాటుచేశారు. వైద్యం, రాజకీయం, సైన్స్, ఫిలాసఫీ, సాహిత్యం, కళల రంగాల్లో సేవలందించే వారికి 1976 నుంచి ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) ను స్థాపించడంలోనూ ఆయన ప్రధాన భూమిక నిర్వర్తించారు.

అనంతోజు మోహన్ కృష్ణ

వైద్యసేవా సంస్థలను నెలకొల్పడంలో కీలకపాత్ర

డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పేరొందిన ఫిజిషియనే కాదు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు కూడా. ఆయన కోల్ కతా మెడికల్ కాలేజీలో చదువుకున్నారు. తరువాత సెయింట్ బార్థాలమ్యూ హాస్పిటల్ లో పీజీ మెడిసిన్ కోర్సు చేశారు. అనంతరం రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్, రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ లో సభ్యత్వం సాధించారు. తాను చదువుకున్న కోల్ కతా మెడికల్ కాలేజ్ లోనే అధ్యాపకుడిగానూ పని చేశారు. పశ్చిమ బెంగాల్ లో జాధవ్ పూర్ టీబీ ఆస్పత్రి, చిత్త రంజన్ సేవా సదన్, కమలా నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవా సదన్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్, విక్టోరియా ఇన్‌స్టిట్యూషన్ వంటి అనేక ప్రతిష్ఠాత్మక వైద్యసేవా సంస్థలను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్‌లో శిక్షణ ఇప్పించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. పశ్చిమ బెంగాల్ లోని దుర్గాపూర్, బిధాన్ నగర్, అశోక్ నగర్, కల్యాణి, హబ్రా అనే ఐదు నగరాలను అభివృద్ధి చేశారు. దీంతో ఆయనకు 'ఆర్కిటెక్ట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్' అనే పేరు కూడా వచ్చింది.



గొంతు, ముక్కు, చెవి వ్యాధులకు

ఆధునిక వైద్యం

- స్వరపేటిక జబ్బుతో గొంతులో నస నస
- మహబూబ్‌నగర్ పట్టణంలో విమల ఇఎన్‌టీ ఆసుపత్రి ద్వారా మెరుగైన చికిత్స డాక్టర్, ప్రశాంత్ పెద్ధి విమల చెవి, ముక్కు, గొంతు హాస్పిటల్ మహబూబ్‌నగర్

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



మారుతున్న సమాజంలో మనిషికి అనేక జబ్బులు పట్టి పీడిస్తున్నాయి. అందులో చెవి,ముక్కు,గొంతువ్యాధులు ముఖ్యమైనవి. ఇందులో ఏవిభాగానికి వ్యాధి వచ్చినా... శరీరానికి మొత్తం వ్యాధి వచ్చినట్లుగా ఉంటుంది.అందుకే అత్యాధునిక పరికరాలతో మహబూబ్ నగర్ పట్టణంలో విమల చెవి, ముక్కు, గొంతు ఆస్పత్రిని ఏర్పాటు చేశాము. ఇక్కడ తక్కువ సమయంలో ఆయాసం తగ్గేలా వైద్యం అందిస్తున్నాం. ఈచికిత్సను 2013 నుండి మహబూబ "నగర్‌లో నిర్వహిస్తున్నామని విమల ఆసుపత్రి డాక్టర్ ప్రశాంత్ పెద్ది అన్నారు. డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. గొంతు వ్యాధులతో పాటు ఇంకా అనేకం ఉన్నాయి.ముఖ్యంగా అలర్జీతో బాదపడేవారు సైతం అధికంగా ఉన్నారు.థైరాయిడ్ వల్ల బాదపడేవారు పెరుగుతున్నారు.థైరాయిడ్ ముధిరి అది కాన్సర్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధులు గుట్కా, పాన్, బీడీలు, సిగరెట్ల వంటి పదార్థాలు వాడటం వల్ల వస్తున్నాయి. బాదితులు జీవిత కాలం వీటిని నిలిపేయాలి.లేనిచో రోగాల బారిన పడి మృతి చెందే అవకాశాలు ఉన్నాయి. మా ఆస్పత్రి నిపుణులతో పాటు ప్రత్యేకంగా అవసరం వస్తే... హైదరాబాద్ నుంచి నిపుణులను పిలిపించి చికిత్స చేయిస్తాం. ప్లాస్టిక్ సర్జరీ, సిటీ స్కాన్ వంటి శస్త్ర చికిత్సలు చేయిస్తాం. చిన్న పిల్లలు మొదలుకొని పెద్దల దాకా గురుక సమస్య అధికంగా ఉంది. వారికి సైతం చికిత్స ద్వారా గురుక నయం చేస్తాం. కంటికి లేజర్ లెటెస్ట్ చికిత్స ఉంది. రక్తం కారకుండా నయం చేసే చికిత్సలు మాదగ్గర అందుబాటులో ఉన్నాయి. బీపీ, షుగర్, ఆస్తమా వంటి రోగాలకు శాశ్విత నివారణ లేదు. కేవలం వ్యాధి పెరగకుండా చూసుకోవడానికి మాత్రమే చికిత్స ఉంది. థైరాయిడ్‌తో పాటు కీళ్ల వ్యాధులు సైతం వస్తాయి. అన్నిటికీ చికిత్సలు అందుబాటులో ఉంది. ఈలాంటి వ్యాధి గ్రస్తులు శీతల పాణీయాలు ఎట్టి పరిస్థితుల్లో తాగరాదు. బయట ఆహారం తీసుకోరాదు. ఆహారం సైతం మోతాదు తక్కించి లైప్‌స్టైల్ మార్చుకోవడం ద్వారా రోగాల నివారణ చేసుకోవచ్చు.

"వైద్యరంగ ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్"



"వైద్యో నారాయణో హరి" అన్నారు మన పెద్దలు. వైద్యుడు అన్న మాటకు 'నయంచేసేవాడు' అని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యుడు మనకి పునర్జన్మని ఇస్తాడు. అందుకే వైద్యుడు భగవంతుడుతో సమానం. కనిపెంచిన తల్లిదండ్రుల తర్వాత, విద్యాబుద్ధులు నేర్పే గురువు తర్వాత దేవుడుగా భావించేది వైద్యుడినే. తమ వఅత్తి పట్ల అంకిత భావంతో, చిరునవ్వుతో వైద్యం అందించాలనే తపనతో ఉంటారు డాక్టర్లు. ప్రతి వృత్తికి ఒక టైం అంటూ ఉంటుంది. కానీ కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. అలాంటిదే వైద్య వృత్తి. ఇలా 24/7 రోజులు పని చేయడంలో డాక్టర్లు ముందువరుసలో ఉంటారు. ఇలా ముందు వరుసలో ఉండే డాక్టర్లలో కూడా మొట్టమొదటి డాక్టర్‌గా డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి.సి.రాయ్)ని చెప్పుకోవచ్చు. వీరు ప్రముఖ భారతీయ వైద్యులు. అద్వితీయ సేవలతో భారతీయ వైద్య రంగానికి విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారు. వీరి పుట్టిన రోజు, చనిపోయిన రోజు ఒకే రోజు అయిన జులై 1వ తేదీని ప్రభుత్వం "జాతీయ వైద్యుల దినోత్సవం"గా ప్రకటించి వారి సేవలకు సముచితమైన గుర్తింపు గౌరవాన్ని ఇచ్చింది. వీరు వైద్యశాలే దేవాలయంగా, రోగులే దేవుడిగా భావించి అద్భుతమైన వైద్య సేవలను అందించి వైద్య రంగానికి వన్నె తెచ్చిన మానవత్వం మూర్తీభవించిన జాతిరత్నం డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్.

డాక్టర్ బి.సి.రాయ్ 1882 జూలై ఒకటవ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లా బద్దెపూడిలో జన్మించారు. హైస్కూల్ చదువు వరకు పాట్నా జిల్లాలో పూర్తిచేశారు. ఇంగ్లాండు వెళ్ళి ఎంబిబిఎస్, ఎమ్ఆర్సిపి, ఎఫ్ఆర్సిఎస్ లు అత్యధిక మార్కులతో విజయవంతంగా పూర్తిచేశారు. 1911లో వీరు తిరిగి స్వదేశానికి వచ్చి కలకత్తా మెడికల్ కాలేజీలో అధ్యాపకుడిగా జీవితం ప్రారంభించారు. వైద్యుడికి వైద్యం అందించగల శక్తిసామర్థ్యాలు, నేర్పరితనంతో పాటు ఎదుటి వారి సామాజిక స్థితిని కూడా అర్థం చేసుకోగల గొప్ప నేర్పరితనం ఉండాలని బలంగా నమ్మి ఈ సిద్ధాంతంతోనే వైద్య రంగానికి విశిష్ట సేవలను అందించి వైద్య రంగానికే వన్నె తెచ్చిన ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్

ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన వీరు వైద్య రంగంలో సేవలు అందిస్తూనే 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, 1937లో కలకత్తా నగరం మేయరుగా, 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఎంసీఐ అధ్యక్షుడిగా వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చారు. అలాగే మేయరుగా స్థానిక పరిపాలన లో కీలక సంస్కరణలు తీసుకు వచ్చి ఆ నగరాన్ని రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిపారు. నిబద్ధత, త్యాగ నిరతి అనే పదాలకు నిలువెత్తు నిదర్శనం. ఇంకా వీరు కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా విశిష్ట సేవలందించారు. ఇలా అంచలంచలుగా ఎదిగి 1948లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రిగా వీరు అనేక సంస్కరణలు చేపట్టి పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి కృషి చేసి ఆ పదవికే వన్నె తెచ్చారు. ఇలా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అనేక వైద్య సంస్థల ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. "జాదవపూర్ టీబీ ఆసుపత్రి చిత్తరంజన్ సేవాసదన్, కమల నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, విక్టోరియా ఇన్సిట్యూషన్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవాసదన్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్" లాంటి అనేక కీలక వైద్య విభాగాలన్నీ వీరి చేతుల మీదుగా నిర్మించబడ్డాయి. ఇంకా మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్ శిక్షణ ఇప్పించడానికి ఆయన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఇలా అన్నీ తానై అన్నిటా తానై అన్ని రంగాల్లో మీరు అందిస్తున్న సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్నిచ్చి వీరి సేవలను వినువీధుల్లో ఎగుర వేసింది. వీరు 1962 ఫిబ్రవరి 1న మృతిచెందారు. వైద్య వృత్తిని పరమ పవిత్రంగా భావించి అద్భుతమైన సేవలను అందించిన డాక్టర్ బి.సి.రాయ్ ని డాక్టర్ల దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ దేవుడిగా ఆరాధిస్తారు. వీరి సేవలను, ఆశయాల్ని ఆదర్శంగా తీసుకొని ఈతరం డాక్టర్లంతా కూడా వీరి బాటలోనే పయనిస్తు తమ లక్ష్యాన్ని మర్చిపోకుండా విశిష్టమైన సేవలందిస్తూ సమాజంలో వైద్యవృత్తికి గౌరవం, ప్రత్యేకమైన గుర్తింపుని తెస్తున్నారు. వీరి మీద ఉన్న గౌరవంతో అనేక సరికొత్త ప్రయోగాలు చేస్తున్నారు డాక్టర్లు. ఇలా వైద్యరంగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత అభివృద్ధి చెందింది. మన శరీరంలోని ప్రధాన అవయవాలు కొన్నింటిని ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి మార్చి వైద్యరంగంలో అద్భుతాలు సృష్టిస్తూ ఎంతోమందికి పునర్జన్మనిస్తున్నారు ఈ తరం డాక్టర్లు.


ప్రపంచాన్ని అట్టుడికినట్టు ఉడికిస్తూ యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారిపై పోరాటం చేశారు..చేస్తున్నారు డాక్టర్లు. తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ కోట్లాదిమంది ప్రాణాలు కాపాడారు. తాము అనారోగ్యం పాలవుతామని తెలిసినా కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి వైద్యం అందిస్తూ కరోనా మహమ్మారితో యుద్ధం చేస్తూ ఎంతోమందికి పునర్జన్మనందించారు. పీపీఈ కిట్లతో వొళ్ళంతా ఉక్కిపోతున్నా, మాస్కుతో ఊపిరాడకున్నా, శానిటైజర్ వల్ల చేతులకు ఎలర్జీ సోకుతున్నా తమ వృత్తి పట్ల అంకితభావంతో రోగుల పట్ల ప్రేమ, జాలి, దయ, కరుణ రసాత్మక హృదయంతో రోగులకూ కనీవినీ ఎరుగని రీతిలో అద్భుతంగా సేవలనందిస్తూ కరోనా భూతానికి చెక్ పెడుతున్నారు. అందుకే నేను కనిపించే దైవం డాక్టర్ అంటాను. ఇంకా వీరు హెల్త్ చెకప్ లు రోగ నిర్ధారణ చికిత్స వంటి విషయాల మీద అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరిలో వైద్య వృత్తి పట్ల, వైద్యుని పట్ల నమ్మకం ఆసక్తి కలిగేలా చేస్తారు. ఇంకా "చికిత్స కంటే నివారణే మంచిదనే" కాన్సెప్టుతో ప్రజల్లో చక్కని అవగాహన కలిగిస్తున్నారు. ఆరోగ్య రక్షణకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడంలో డాక్టర్ల పాత్ర అద్భుతం, అమోఘం. ఇలా పవిత్రమైన వైద్యవృత్తిని అంతే పవిత్రంగా నిర్వహిస్తూ పేదల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించే డాక్టర్లందరికీ డాక్టర్స్ డే

శుభాకాంక్షలు.

పింగళి భాగ్యలక్ష్మి 9704725609

గణిత శాస్త్ర ఆధ్వర్యంలో 27న జాతీయ సదస్సు

మహబూబ్ నగర్ : ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 27- జూలై 2024న నిర్వహించదలచిన ఒకరోజు జాతీయ సదస్సు "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మ్యాథమెటికల్ ఎడ్యుకేషన్ పెడగోగికల్ ఇన్నోవేషన్స్ "అనే అంశానికి సంబంధించిన కరపత్రాన్ని పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్ గారు మాట్లాడుతూ గణితశాస్త్ర విద్యలో ఆధునిక పోకడలకు సంబంధించి డిజిటల్ టూల్స్ ను వినియోగించి ఉన్నత విద్యారంగంలో తీసుకురావలసిన మార్పుల గురించి మరియు పరిశోధనలపై ఈ సెమినార్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు.కార్యక్రమానికి వివిధ విశ్వవిద్యాలయాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అధ్యాపకులు ప్రొఫెసర్స్ రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు ఈ ఒకరోజు జాతీయ సదస్సుకు "తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ " వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న సందర్భముగా రాష్ట్రంలోనే కాదు జాతీయస్థాయిలో ఆసక్తి గల వారి నుండి అప్స్ ట్రాక్స్ ను 17-07 -2024 లోపు సమర్పించగలరని కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ .డాక్టర్ .ఎం. విజయ్ కుమార్ గారు కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టి. విజయలక్ష్మి గారు గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రాజేశ్వరి గారు , రవళి గారు , కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంగాధర్ కళాశాల ఇతర అధ్యాపకులు కేశవర్ధన్ గౌడ్, రాజవర్ధన్ గౌడ్ ప్రదీప్ పాల్గొన్నారు





రక్తం కారకుండా.. కుట్లు పడకుండా..

- లేజర్ సహాయంతో ఆధునిక చికిత్స
- అన్నపూర్ణ కిడ్నీ యూరాలజీ హాస్పిటల్ పట్టణంలోనే ప్రథమం
- అధిక ఒత్తడి, సరైన పోషక పదార్థాలతోనే కిడ్నీ వ్యాధి నివారణ
- డాక్టర్ అరుణ్‌కుమార్, ఎంబీబీఎస్ ఎంఎస్ జనరల్ సర్జరీ, ఎంసీహెచ్ యూరాలజీ



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



రక్తం కారకుండా కుట్లు పడకుండా కొతలేకుండా కిడ్నీ వ్యాధికి చికిత్స ఇక్కడ అందించబడును. కిడ్నీలో రాళ్లకు లేజర్ చికిత్స, ఎండోస్కోప్ సర్జరీ, ప్రోస్టేట్ సమస్యలు,మగవారిలో సంతాన లేమీ సమస్యలు, మూత్ర సంబంధిత వ్యాధులు, కిడ్నీ,బ్లాడర్ క్యాన్సర్ చికిత్సలు వంటివి మా ఆస్పత్రిలో ఆధునికమైన చికిత్స ద్వారా నయం చేయబడునని అన్న పూర్ణ కిడ్నీ యూరాలజీ హాస్పిటల్ డాక్టర్ అరుణ్‌కుమార్ అంటున్నారు.జడ్చర్ల పట్టణంలోనే ఏకైక ఆసుపత్రిలో మెరుగైన చికిత్స ద్వారా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుతున్నారు. అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. వలసల జిల్లా పాలమూరులో కిడ్నీకి సంబందించిన అత్యాధునిక ఆస్పత్రి లేక అనేక మంది రోగులు జడ్చర్ల నుంచి హైదరాబాద్‌కు చికిత్సం వెల్తున్నారు.రావాణా ఖర్చులు ఖరీదైన వైద్యం,ఇతర ఖర్చులు కలిపి తడసి మోపెడువుతున్నాయి. అందుకే ఇక్కడ కిడ్నీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అన్నపూర్ణ డిక్నీ యూరాలజీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేశాము. ప్రోస్టేట్ గ్రంధి వాపు మూత్ర ప్రవాహాన్ని నిరోదించడం మూత్రంలో అసౌకర్యాన్ని కల్గించడం మూత్రాశయం, మూత్రనాళం, మూత్ర పిండాల సమస్యలను అధిగమించేలా చికిత్స ద్వారా నయం చేస్తాం. ముఖ్యంగా కిడ్నీలో రాళ్లకు లేజర్ చికిత్స అందించబడును. మగవారిలో సంతాన లేమి సమస్యను పరిష్కరించి సంతానోత్పత్తి కలిగించేలా చర్యలు తీసుకోబడును. కిడ్నీ మరియూ... బ్లాడార్, క్యాన్సర్, చికిత్స ఇక్కడ లభించును. ప్రోస్టేట్ సమస్యలు ఎండోస్కోపిక్ స్టోన్ సర్జరీ సైతం చేయబడును. జడ్చర్లలో ఇక్కడి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు ద్వారా రోగులకు ఊరట లబిస్తోంది. ఎక్స్‌రే,అల్ట్రాసౌండ్ సిటి స్కానింగ్ ఆటోమేటిక్ అడ్వాన్స్ ల్యాబరేటరీసౌకర్యం ఇక్కడ ఉంది.లివర్,గ్యాస్,గర్భసంచి సమస్యలు ఉన్నా..చికిత్సలు ఇక్కడ జరుగుతాయి. ముఖ్యంగా మానసిక వత్తడి లేకుండా ప్రశాంత జీవనం గడిపేందుకు ప్రయత్నించాలి. ముఖ్యంగా ప్రతి రోజు కొంత సమయం నడకకు ప్రాధాన్యత ఇవ్వాలి.ఆహారంలో ఉప్పు తక్కువ ఉండాలి. మరో ముఖ్యమైన విషయం ఏమంటే ఇక్కడే జయ డయాగ్నోస్టిక్ సెంటర్ సైతం కలదు. అన్ని రకాల వ్యాదులకు పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ చేసి ఇక్కడే చికిత్స అందించబడును. తక్కువ ఖర్చుతో అందించే చికిత్సతో వైద్యం చేయించుకొని ఆయురారోగ్యాలతో ఆరోగ్య జీవితం గడపాలని కోరుతున్నాం.



ప్రజల సమస్యలను పరిష్కరించాలి

• అలంపూర్ లోనే వసతి గృహాలను కొనసాగించాలి • సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జి.రాజు

నవతెలంగాణ - అలంపూర్



అలంపూర్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, ఇంటర్మీడియట్ బాలబాలికల వసతి గృహాలను అలంపూర్ లోనే కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జి.రాజు కోరారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని టూరిజం అతిథి గృహంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా అలంపూర్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకే విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2008, 2012 లో ఇంటర్మీడియట్ బాలికలకు, బాలురకు సంబంధించిన వసతి గృహాలను అలంపూర్ లో ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అబ్బాయిలు 57 మంది, అమ్మాయిలు 32 మందితో వసతి గృహాలు కొనసాగాయని, ఇప్పుడు తక్కువ సంఖ్య ఉన్నారని వసతి గృహాలను అయిజ మండలానికి మార్చాలనుకోవడం సరైనది కాదని అన్నారు. అలంపూర్ పట్టణంలో ఇంటర్మీడియట్ అమ్మాయి లకు, అబ్బాయిలకు వసతి గృహాలు ఉన్నట్లు గ్రామాల్లో ఉన్న తల్లిదం డ్రులకు విద్యార్థులకు కూడా సరిగా తెలియని పరిస్థితి ఉందన్నారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కరపత్రాల ద్వారా వసతి గృహాలపై అవగాహన కల్పించా లన్నారు. ఎమ్మెల్యే విజయుడు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన, అధికార పార్టీ కాంగ్రెస్ నాయ కులు చెప్పినప్పటికీ వసతి గృహాలను అలంపూర్ లోనే కొనసాగిస్తున్నట్లు అధికారులు ఎలాంటి ప్రకటన ఇవ్వలేదన్నారు. వంద పడకల ఆసుపత్రి ఇలాగే పోయిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించి అలంపూర్ పట్టణంలోనే వసతి గృహాలను కొనసాగిస్తున్నట్లు ఉన్నతాధికారుల నుండి ఆర్డర్ కాపీని తెప్పించి ప్రజలకు తెలియజే యాలన్నారు. సొంతభవనాలు లేని చోట డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తున్నారు. కానీ అలం పూర్ లో సొంతభవనాలు ఉన్న డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం లేదన్నారు. డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం వల్ల వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అలంపూర్ చౌరస్తాలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలంపూర్ చౌరస్తాలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే విజయుడు అందుబాటులో ఉంటూ ప్రజ సమస్యలను పరిష్కరించా లని కోరారు. భారత మాల రహదా రిలో భూ ములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 25 లక్షల రూపాయలు చొప్పున పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందజేయాలని ప్రభు త్వాన్ని డిమా ండ్ చేశారు. వరద బాధి తులకు కేటాయించిన ప్లాట్లను పంపిణీ చేసి, పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బీ.నరసింహ, నాగరాజు, ఆశన్న పాల్గొన్నారు.



నెంబర్ ప్లేట్ లేని..

వాహనాలపై స్పెషల్ డ్రైవ్ : సీఐ

నవతెలంగాణ - నారాయణపేట



నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని యాద్గిరి రోడ్డు మార్గంలోని ఎర్రగుట్ట దగ్గర నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, ఆర్సీ,లైసెన్స్, పెండింగ్ చాలాన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ మొదలగు వాటి పై ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, రూరల్ పోలీసులు ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 23 నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పట్టుకొని జరిమానా విధించి కొన్ని వాహనాలకు నెంబర్ ప్లేట్లను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిగితా వాహన దారులకు కౌన్సెలింగ్ ఇచ్చి తొందరగా నెంబర్ ప్లేట్స్ వేయించుకోవాలని, మళ్లీ నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు దొరికితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని, వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను, ప్రభుత్వం సూచించిన నెంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలన్నారు. చాలా మంది దొంగతనాలు, దోపిడీలు చేయడానికి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని, అలాంటి వాహనాలను ఎవరూ ఉపయోగించరాదని, నెంబర్ ప్లేట్లను ఇష్టమొచ్చినట్లు రాసుకోవడం, అనవసర రాతలు రాయరాదని, నెంబర్లు కనిపించకుండా చేస్తున్నారని, ఇలాంటి వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహన దారులు ప్రతి ఒక్కరూ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ,వాహనాల డాక్యుమెంట్స్ ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలను మితిమీరిన వేగంతో నడపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదు అని, మద్యపానం సేవించి వాహనాలు నడపడరాదని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని, సురక్షితంగా తమ గమ్యస్థానాలు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కృష్ణ దేవ్, ధన్వాడ ఎస్ఐ రమేష్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జులై 3న కలెక్టరేట్ ఎదుట ధర్నా

• వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కే.కాశప్ప

నవతెలంగాణ - నారాయణపేట



రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పింఛన్‌లు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, పింఛన్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.300 రూపాయలను 3 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ జులై 3న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు కె. కాశప్ప పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష , కార్యదర్శులు కే.కాశప్ప, రాధా హాజరై మాట్లాడుతూ పింఛన్లకు కేంద్ర ప్రభుత్వం వాటా 2011 నుంచి కేవలం రూ.300 రూపాయలే ఇస్తుందని, నిత్యావసర సరకుల ధరలు గడిచిన 13ఏండ్ల కాలంలో 300 రెట్లు పెరిగాయని, ధరల పెరుగుదలకు అనుగుణంగా పింఛన్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. సాబ్ కా సాత్ సాబ్ కా వికాస్ అంటున్న కేంద్ర ప్రభుత్వం పింఛన్ ఎందుకు పెంచడం లేదని, పింఛన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచకుండా వికలాంగుల గురించి మాట్లాడే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్ రు.6 వేలు, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పింఛన్లు రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు గడుస్తున్నా పింఛన్ల పెంపుపై ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 జనవరి నుండే పెంచిన పింఛన్‌ను అమలు చేస్తామని అధికారంలోకి రాక ముందు హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక పింఛన్ పెంపు గురించి పట్టించుకోక పోవడం, లబ్ధిదారులను మోసం చేయడమే అవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, 2016 ఆర్పీడబ్ల్యూడీ అమలు వంటి వాటిని వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 7నెలల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకుంటుందని, కానీ వికలాంగుల కోసం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు ఎలాంటి చర్యలు తీసుకో వడం లేదని వాపోయారు. కాలపరిమితి ముగి సిన సదరం సర్టిఫికేట్స్ వెంటనే రెన్యూవల్ చేయాలని, వందల మంది సదరం సర్టిఫికెట్లపై డాక్టర్స్ సంతకాలు లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం క్యాంపు నిర్వహిస్తున్న డాక్టర్స్ సంతకాలు పెట్టె విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని, 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం కొత్తగా గుర్తించిన 14 రకాల వైకల్యాలకు సదరం సర్టిఫికేట్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా, ఆంటిజం, కండరాల క్షీణత, న్యూరోలాజికల్ డిజార్డర్స్ వంటి వైకల్యాలు కలిగిన వారికి నేటికీ కూడా ప్రత్యేకంగా సదరం సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని, ఆసరా పింఛన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని జులై 3న జిల్లా లో జరిగే ధర్నాల్లో వికలా ంగులు, వృద్ధులు, వితంతువులు అధిక సం ఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమా వేశంలో జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్, కథల్, వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి పెంటయ్య, బుగ్గేష్, పి. శ్రీనివాసరెడ్డి, వెంకటేష్, తిమ్మప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన

నవతెలంగాణ - నారాయణపేట



ప్రతి నెల చివరి తేదీన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) ను ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నిర్వహించడం జరుగుతుందని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలోని కొన్ని గ్రామాలను ఆదివారం నెల చివరి రోజు సందర్భంగా సందర్శించి ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేదని, ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను, అంటరానితనాన్ని, కుల వివక్షతను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని , దానికి అందరూ కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ, ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, గ్రామాలలో పోలీస్ రెవెన్యూ శాఖ వారు ప్రజలతో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విధానాల గురించి, పీఓఏ,(పోక్సో చట్టం), పీసీఆర్ (పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూములను సారవంతం చేసుకోవాలి

• జిల్లా వ్యవసాయాధికారి గోవింద నాయక్

అలంపూర్ : రైతులు తమ భూమిలో పచ్చి రొట్టె, పశువుల పేడ వంటి ఎరువులను భూమిలో వేసుకొని సారవంతంగా తయారు చేసు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ రైతులకు సూచి ంచారు. ఆదివారం అలంపూర్ పిఎసిఎస్ కార్యాలయం నందు పిఎసిఎస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి అధ్యక్షతన రైతు భరోసా అమలుపై రైతుల నుండి అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం పంట పెట్టుబడి సహాయం రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టిందని, పథకం అమలుపై రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహిస్తోందని, రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న, రైతులు మాట్లాడుతూ కౌలు రైతులకు రైతు భరోసా పథ కాన్ని ఇవ్వాలని, సబ్సిడీ ఎరు వులు పనిముట్లు, పంట పరిహారం వంటి పథ కాలను కౌలు రైతులకు వర్తింపజేయాలని కోరారు.మండల వ్యవసాయ అధికారిని అనిత, పీఏసీఎస్ సీఈఓ కేశవరెడ్డి, ఏఈఓ సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

పంట పొలాలకు హెల్త్ కార్డులు



- స్వభావం తెలుసుకునేందుకు మట్టి నమూనాల సేకరణ
- పైలెట్ ప్రాజెక్టు కింద పెంట్లవెల్లి మండలం ఎంపిక

నవతెలంగాణ-అచ్చంపేట

పంటలు పండే భూములకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెల్త్ కార్డులు ఇవ్వనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఒక్కో మండలాన్ని ఎంపిక చేసుకొని భూమి స్వభావం తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. పెట్టుబడులను తగ్గించి దిగుబడులను పెంచేందుకు నీల స్వభావం పరిస్థితులు సానుకూలిస్తాయని కేంద్ర వ్యవసాయ రంగం గుర్తించింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏడాది 4 లక్షల 50 వేల ఎకరాలు సాగు అవుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే 2లక్షల 50వేలు ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేశారు. 2024-25 వ్యవసాయ కాలానికి నాగర్ కర్నూల్ జిల్లాలో పెంట్లవెల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి కసరత్తు చేస్తున్నారు. నేల స్వభావాన్ని రైతులకు అవగాహన కల్పించి ఏ పంటలు సాగిస్తే అధిగ దిగుబడులు వస్తాయో అంచనా వేసి సాగుకు ప్రాణాలిక సిద్ధం చేయడానికి రైతులకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. గతంలో వ్యవసాయ అధికారులు రైతుల పంట పొలాలలో 25 ఎకరాలలో మట్టి సేకరణ చేసి నేల స్వభావాన్ని రైతుల గురించి వారు. క్రమంగా మట్టి నమూనాలను సేకరించడం లేదు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా మళ్ళీ కేవలం రెండు ఎకరాలలో మట్టి నమూనాల సేకరణకు పచ్చ జెండా ఊపింది. ఎంపిక చేసిన మండలంలో జూలై 10 వరకు మట్టి నెమరుల సేకరించ వలసి ఉంది. సేకరించిన మట్టి నమూనాలను సాయిల్ హెల్త్ ఫోర్టర్ ల్ మొబైల్ యాప్ లో నమోదు చేయాలి. రెండున్నర ఎకరాలలో రైతుల అవగాహన కోసం ప్రదర్శన క్షేత్రం నిర్వహించాలి. జులై 31 వరకు ఎంపిక చేసిన కేంద్రంలో విశ్లేషణ పూర్తి చేయాలి. ఆగస్టు రెండో వారంలో రైతులకు మట్టి నమూనాల ఫలితాల వివరాలు వెల్లడించాలి స్వయంగా రైతులకు భూమికి సంబంధించిన ఆరోగ్య కార్డులు ఇవ్వాలి.

మట్టి నమూనాలను సేకరించాలని ఆదేశాలు వచ్చాయి..



మట్టి నమూనాల సేకరణ వల్ల ఏ నెలలో ఎంత వరకు రసాయనాల ఎరువులు వాడొచ్చు అనేది తెలుస్తుంది. నీల స్వభావం తెలియకుండా అవగాహన రూపంతో రసాయన ఎరువులు వాడటం వల్ల దిగుబడులు తగ్గుతున్నాయి. జిల్లాలో పెంట్ల వెల్లి మండలాన్ని ఎంపిక చేశాం. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పనిలో ఉన్నారు.

– చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి.

చెంచు పెంటల్లో సమస్యల్ని పరిష్కరించాలి

- వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్




నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలో మొల్లచింతలపల్లి చెంచు మహిళపైన జరిగిన దాడి దౌర్జన్యాలపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా బృందం చెంచుపెంటను సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ చెంచులపైన జరిగిన అగైత్యాలను చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా వ్యవహరిం చడం సిగ్గుచేటన్నారు. ఒక మహిళ అని చూడకుండా ప్రైవేటు భాగాలపై దాడి చేసిన దుండకులను, దాడికి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని వారు ఈ సందర్భంగా అన్నారు. కొంతమంది పైనే కేసులు పెట్టి ఇతరులపైన కేసులు పెట్టకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ ఘటన పైన, నాగన్న హత్య పైన సెట్టింగ్ జడ్జితో సమగ్ర దర్యాప్తు జరిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడవిలో ఉన్న వన్యప్రాణుల నుండి చెంచులకు ప్రమాదం పొంచి ఉందని ఊర్లలోకి ఉంచడానికి చెంచులను తరలిస్తే ఊర్లో ఉన్న మానవ మృగాలు బక్షిస్తుంటే కూడా పోలీస్ యంత్రాంగం ప్రభుత్వం నిమ్మకి నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందన్నారు. ఇలాంటి సమాజంలో చెంచులు ఎలా బతకాలో దిక్కుతోచని స్థితిలో వారు ఉన్నారు. ఆ గ్రామంలో ఈ ఘటన పైన సాక్షాలు గాని ఆధారాలు గాని చెప్పినచో ఈశ్వరమ్మకు పట్టిన గతే మీకు పడుతుందని వారిని భయభ్రాంతులకు గురి చేస్తుంటే ప్రభుత్వం పోలీసు యంత్రాంగం పట్టించుకోకుండా ఆ గ్రామంలో ఇంత జరుగుతా ఉన్నా పోలీస్ పికెటింగ్ పెట్టకుండా ఉండడమంటే పోలీసులు, ప్రభుత్వమే సహకరిస్తున్నట్టుగా అనుమా నాలకు తావు ఇస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ఆ గ్రామంలో చెంచులకు ధైర్యం ఇచ్చే విధంగా పోలీస్ పికెటింగ్ పెట్టి అక్కడ ఎలాంటి అగైతాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివ వర్మ, పెద్దకొత్తపల్లి మండలం కార్యదర్శి ఎం.దశరథం, మండల కమిటీ సభ్యులు ఎండీ.సలీం, బి.బాలపిరు, ఎన్.కిరణ్ కుమార్, జల్లాపురం సురేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఏం.తారాసింగ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.హనుమంత్, బత్తిని రాజు, సంజీవ్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్.బాలునాయక్, బంకల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వైద్యాలయం.. శ్రీ రాఘవేంద్ర

- ఆహారం ఆరోగ్యం ఆధ్యాత్మికం ప్రత్యేకం
- ఆస్పత్రికి రాకముందే సగం రోగం నయం
- స్వచ్ఛమైన ఆహారం ద్వారానే రోగ నివారణ
- ఇది ఆస్పత్రి వర్గాల మనోగతం





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలో హైదరాబాద్, కర్నూల్ జాతీయ రహదారికి సమీపాన ఒక శ్రీ రాఘవేంద్ర వైద్యా లయం ఉంది. రోగ నివారణ కోసం ఇక్కడి వెళ్తే మనకు తెలియకుండానే సగం రోగం నయం అవుతోంది. ఆధ్యాత్మికం పర బ్రహ్మ స్వరూపం అన్నట్లుగా ఆస్పత్రిని నిర్మాణం చేశారు. అత్యాధు నిక సదుపాయాలతో పాటు ఆస్పత్రి నిర్మాణం బయట చూడచక్క ని ఆకృతులున్నాయి. పకృతి సంపద కాలుష్యం లేని ఆహారం గ్రామీణ వాతావణం ఉట్టిపడేలా మనకు అనేక ఛాయా చిత్రాలు దర్శనమిస్తాయి. గ్రామీణ ప్రాంతానికి చిహ్నంగా ఉండే చేదురు బావి ద్వారా నీళ్ల చేదడం, ఎడ్లబండి, తాటిచెట్లకు వీధి లైట్లు ఏర్పా టు చేయడం చెట్లకు ఆత్మాధికమైన పేర్లు పెట్టడం రంగుల తోరణాలు, ఆధునిక వ్యవసాయంలో ఆదిమ కాలం నాటి ఆహారంకు ప్రాధాన్యత ఇవ్వడం ఇక్కడి ప్రత్యేకతలు. తృణ ధాన్యాలతో తయారు చేసిన పాణీయాలు, ఆహారాలతో ఇక్కడ క్యాంటీన్ నడపడం ప్రత్యేకత సంతరించుకున్నది. ప్రధానంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి నవతెలంగాణతో అనేక విషయాలు తెలియ చేశారు. ఆయన మాటల్లోనే మన ఆహార అలవాట్లే మనకు సగం రోగం నయం అవుతుందంటారు. కొవ్వు లేని ఆహారాలే తీసుకోవాలని ఆయన చెబుతారు. మార్కెట్‌లో లభించే నూనె గాకుండా గానుగ నూనె వాడితే బాగుంటుంది. ఇక్కడ ఆస్పత్రి ప్రత్యేక పరిస్థితుల్లో నడుపుతున్నామని ఆయన చెబుతారు. ఆస్పత్రికి వచ్చినట్లుగా గాకుండా ఒక దేవాలయ దర్శనం కోసం వచ్చినట్లుగా ఉంటుందని ఆయన చెబుతారు. చికిత్సలో భాగంగా ఇక్కడ తాటిపాములకు చెందిన వృద్దురాలు దేవమ్మ కడుపులో నుండి 9 కేజీల బరువు కల్గిన గడ్డను విజయవంతంగా తొలగించామన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు వృద్దులు, గర్భిణులకు థైరాయిడ్, ఉన్న వారికి వైద్యం అందిస్తామని చెప్పారు. విరేచనాలు, వామ్‌తింగులు జ్వరం వంటివి కాలుష్య నీటివల్ల వస్తాయని గుర్తు చేశారు. 200 ఏళ్ల నాటి నుంచి గ్రామీణ ప్రాంతాలలో పండించే సాంప్రదాయ పంటలనే మేము సాగు చేస్తున్నామని వాటినే మేము ఆహారంగా తీసుకుంటున్నామని గుర్తు చేశారు. ఒత్తిడి లేని జీవితంతోనే 100 శాతం ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన తెలియచేస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఆరోగ్యవంతంగా జీవించాలని ఆయన డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి సూచించారు.

కృత్రిమ ఆహారం అలవాట్లు వదిలి.. ప్రకృతి ఆహారం వైపు మల్లాలి..

- మీమాంస చైర్మన్ డాక్టర్ శివకుమార్

తెలకపల్లి : ప్రతి ఒక్కరూ కృత్రిమ ఆహారం అలవాట్లు వదిలి ప్రకృతి ఆహారం వైపు మల్లాలని దాంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని మీమాంస స్పిరిచువల్, న్యాచరల్ రిసార్ట్ మేనేజింగ్ చైర్మన్, నిర్వాహకులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధి లోని గౌరెడ్డిపల్లి సమీపంలోని రిసార్ట్‌లో నిరుద్యోగ యువకులకు, ప్రజలకు ప్రకృతి హారంతో రోగాల నివారణ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నిత్య జీవితంలో ఆహారపు అలవాట్లు మారిపోయి ఎటువంటి పనులు చేయకుండా ప్రకృతి వైపు ఆలోచించకుండా యాంత్రికరణ పద్ధతిలో ప్రాచత్య సంస్కృతికి అలవాటు పడి రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని రూపుమాపేందుకు ప్రాకృతిక ఆహారపు అలవాట్ల వైపుకు మళ్లించేందుకు ప్రజలను చైతన్యం చేసేందుకు ఉచితంగా ఆరోగ్య నియమాలను, ప్రకృతిక ఆహారం అందించి సాధ్యమైనంతవరకు తమ వంతు సహకారాన్ని మీమాంస ద్వారా అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీమాంస నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.





చెంచు ఈశ్వరమ్మకు చెక్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామ ఆదివాసీ మహిళ ఈశ్వరమ్మకి లక్ష రూపాయల చెక్‌ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం అందజేశారు. అదేవిధంగా బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని మంత్రి జూపల్లి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత మహిళ ఆమె కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి ఇంతకుముందే భరోసానిచ్చారు. మరో 3లక్షల రూపాయాలు త్వరలో అందజేస్తామని మంత్రి తెలిపారు. వారి పిల్లలకు ఉచిత విద్యను అందిస్తామని, అందుకు అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని ఇంతకుముందే హామీనిచ్చారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ఊట్కూర్ : గ్రామాల అభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యం అని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. మండలంలోని సమస్తపూర్ నుంచి ఇడ్లూర్ శంకర లింగేశ్వర స్వామి గుడి వ రకు ఎంపీపీ నిధుల కింద రూ.15 లక్షల నిధులతో సీసీరోడ్డు పనులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా శంకర లింగేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , మాజీ ఎంపీపీ మణెమ్మ , ఊ ట్కూర్ గ్రామ మాజీ సర్పం చ్ , సూర్యప్రకాశ్ రెడ్డి , సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఎల్కోటి నారాయణరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్, సమృద్ధి ,ఎల్లప్ప , నాగరాజు , రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ - గట్టు నేడు అనగా సోమవారం ఉదయం 10:30 కు గట్టు మండల సర్వసభ్య సమా వేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమా వేశానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని, పాలక వర్గం చివరి సమావేశం కనుక ఈ సమావేశంలో సభ్యులు, అధికారులను సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జెడ్పీటీసీ , వైస్ ఎంపీపీ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్, పీఏసీఎస్ చైర్మన్ ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామాల ప్రత్యేక అధికా రులు, పంచాయతీ కార్యద ర్శులు సకాలంలో సమా వేశానికి తప్పక హాజరు కావాలని కోరారు.







పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జడ్చర్ల

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నవాబ్‌పేట మండలం కారుకొండ గ్రామంలో 1998-99 పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం కారుకొండ గ్రామంలో ఏర్పాటు చేసుకున్నారు. తిరిగి 15 సంవత్సరాల కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అందరూ కలుసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరి యోగక్షేమాలు తెలుసుకొని ఒకరినొకరు ఆప్యాయతంగా పలకరించుకున్నారు.

ఉపాధి కూలీ గిరిజన మహిళ మృతి

నవతెలంగాణ-పానగల్

పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండా చెందిన గిరిజన మహిళ ఉపాధి కూలీ తులసమ్మ(60) ఆదివారం మృతి చెందిన సంఘటన పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. గత నాలుగు రోజుల కింద ఉపాధి పని చేయడానికి వెళ్లారు. కూలీలతో పాటు పనిచేస్తుండగా పనిలో జారి కింద పడిపోవడంతో తెల్ల ఎనక భాగంలో బ్రెయిన్ గాయం కావడంతో శ్వాతప్పి పడిపోవడంతో ఆమెను పని దగ్గర నుండి హైదరాబాద్ నగరంలో మల్లారెడ్డి ఆస్పత్రికి అదేరోజు తీసుకెళ్లారు. ఆమె నాలుగు రోజులు పాటు చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో అక్కడ ఉన్నా వైద్యులు ఆమె బ్రతకడం కష్టమని వైద్యులు తేల్చి చెప్పడంతో శనివారం హైదరాబాదు నగరం నుండి సొంతం గ్రామానికి తెల్లరాలపల్లి తండాకు తీసుకొచ్చారు. ఆదివారం తెల్లవారుజమున 6గంటలకు మృతి చెందింది. మృతురాలి ఇద్దరూ కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమెకు ఇలాంటి సెంటు భూమి లేదు ఆస్తిపాస్తులు లేవు. రెక్కలు కష్టాలు మీదని కుటుంబాన్ని పోషించే వారిని గ్రామస్తులు వివరించారు.

సౌత్ గ్లాస్ పరిశ్రమ యజమానిని తక్షణమే అరెస్ట్ చేయాలి

- మృతుల కుటుంబాలకు 50 లక్షలు ఇవ్వాలి
- సీఐటీయూ డిమాండ్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

జిల్లాలోని బాలానగర్ మండలం బూరుగుల గ్రామంలోని సౌత్ గ్లాస్ పరిశ్రమ (ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలోని)లో ప్రమాదంలో 5మంది వలస కార్మికులు మరణానికి కారణమైన పరిశ్రమ యజమాని అరెస్టు చేయాలని సీఐటీజిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పరిశ్రమ యాజమాని నిర్లక్ష్యం ఫలితంగానే ఈ ప్రమాదం జరిగిందని, యాజమాని శ్రీనివాస్ గుప్తను తక్షణమే అరెస్టు చేయాలని మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50లక్షల ఇవ్వాలని, గాయపడిన కుటుంబాలకు రూ.25లక్షలు ఇవ్వాలని, చికిత్స పొందుతున్న కార్మికులకు రూ.10లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల యాజమాన్యాలు కార్మిక చట్టాలను నీరు కారుస్తూ కార్మికులతో 12గంటల పని చేయించుకుంటూ, చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని, ఇతర రాష్ట్రాలైన ఉత్తరాది రాష్ట్రాల కార్మికులతో పనులు చేయిస్తూ కనీస భద్రతా చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారని, ఎక్కడా కనీస వేతనాలు అమలు కావడం లేదని, దీనికి ఉదాహరణ సౌత్ గ్లాస్ పరిశ్రమనేనని ఆయన తెలిపారు. బ్రతుకుతెరువు కోసం పొట్ట చేత పట్టుకొని ఉపాధి కోసం వచ్చిన వలస కార్మికులకు రోజుకు రూ.300, 400 ఇచ్చి వెట్టి చేయించుకుంటు న్నారని, కనీస సౌకర్యాలు వసతులు కూడా కల్పించడం లేదని, 1979 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశ్రమలో కార్మికులకు సేఫ్టీ పరికరాలు భద్రత ఇతరాత్ర విషయాలపైన ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్లు, లేబర్ అధికారులు, పీఎఫ్ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. సౌత్ గ్లాస్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం పరిశ్రమ యజమాని యొక్క నిర్లక్ష్యపూరితంగానే ఈ ప్రమాదం జరిగిందని ప్రమాదానికి కారణమైన యాజమాన్య శ్రీనివాస్ గుప్తపై కఠిన చర్యలు ప్రభుత్వం చేపట్టాలని, తక్షణమే అరెస్టు చేయాలని చనిపోయిన, గాయపడిన, చికిత్స పొందుతున్న కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

- అలంపూర్ టు హైదరాబాద్ పాదయాత్ర చేపట్టిన..
- పర్యావరణ ప్రేమికుడు, స్నేక్ సొసైటీ అధ్యక్షులు కృష్ణ సాగర్



నవతెలంగాణ-బాలానగర్.

మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అనే కార్యక్రమంతో అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టిన పర్యావరణ ప్రేమికుడు.. స్నేక్ సొసైటీ అధ్యక్షులు, వనపర్తి జిల్లాలో హోంగార్డుగా పనిచేస్తున్న కృష్ణ సాగర్ పాదయాత్ర ఆదివారం రాజాపూర్ మండల కేంద్రానికి చేరుకోవడంతో పాదయాత్రకు రాజాపూర్ మండల కేంద్రంలో ఘన స్వాగతం లభించింది. బీజేపీ రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కృష్ణ సాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. అలాగే నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కృష్ణ సాగర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, నాయకులు బుగ్గయ్య యాదగిరి, రమేష్, రామకృష్ణ, ఏబీవీపీ బాల్ రాజ్, పవన్, సంతోష్, శేఖర్, బుచ్చిబాబు, శ్యాంసుందర్, అన్వర్, రాము, శ్రీను, ఆర్మీ రమేష్, మల్లేష్, కార్తిక్, అభిరామ్ పాల్గొన్నారు..

ఘనంగా పదవి విరమణ

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శంకరయ్యకు ఆదివారం ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు తోటి సిబ్బంది పలికారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ దంపతులకు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మీ పదవి విరమణతో నీకు మాకు ఉన్న సంబంధం నేటితో ముగిసిందని అనుకోకుండా మీ తక్కిన జీవితం ఆనందంగా సాగిపోవాలని ఆకాంక్షిస్తూ మాతో మునుపటి లాగానే సంబంధం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ-వంగూరు

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ జన్మదిన వేడుకలు మండలంలోని మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు అంకూరి అంజి, కేటీఆర్ సేవ సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ తల్లి దేవాలయం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారం రాజు, కడారి రవి యాదవ్, మాజీ సర్పంచ్ బాలు, లచ్చు నాయక్, కడారి శీను, ఫకీర నాయక్, పుప్పాల రవీందర్, మొగిలి నిరంజన్, చింతకుంట్ల నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు భరోసా ఎమ్మెల్సీ భరోసా

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలో గల తన కార్యకర్తలను నిన్న అనగా శనివారం రాత్రి 8గంటల సమయంలో తీన్మార్ మల్లన్న కొల్లాపూర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాల గురించి, రాజకీయ అంశాల గురించి, తప్పుడు ప్రచారం చేస్తున్నా వారి గురించి చర్చించి తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళల మరణాల గురించి ఆరా తీశారు. అదేవిధంగా ఎవరు అధైర్య పడకండి నేను ఉన్నాని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట బైటర్ రాజశేఖర్ ఉన్నారు.

గాయపడ్డ కూలీలకు ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి


మండల పరిధిలోని మహాసముద్రం గ్రామానికి చెందిన, కోడేరు మండలానికి చెందిన కూలీలు శనివారం కూలి పని కోసం వెళ్తూ కోడేరు, జనంపల్లి మధ్యన బుల్లోరా వాహనం బోల్తా పడడంతో పలువురికి గాయాలయ్యాయి విషయం తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ రాత్రి బుల్లోరా వాహనం బోల్తా పడి గాయాలపాలులై నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్లి పరామర్శించారు. మంత్రి జూపల్లితో మాట్లాడి గాయలపాలైన వారికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.రమేష్, ఏదుల వెంకటేష్ గౌడ్, పరమేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

గృహజ్యోతి పథకం అమలులో

ఆటంకాలు

గృహజ్యోతి పథకం కొందరికే అన్న చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ప్రజాపాలనలో వచ్చిన ఇచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయకపోవడం వల్ల నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందడం లేదు. పట్టణాల లోనే గృహజ్యోతి లబ్ధిదారులకు ఎక్కువగా అన్యాయం జరుగుతోంది. మాదగ్గర గృహ జ్యోతికి సంబంధించిన లబ్ధిదారుల అందరికి జీరో బిల్లు అందజేస్తున్నామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. గ్రామాలలో అయితే ఎంపీడీఓ, పట్టణాలలో అయితే మున్సిపాల్టీకి చెందిన వారే ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. వీరు ఒకరిపై మరొకరు తోచుకుంటూ... గృహజ్యోతి వినియోగ దారులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ఇప్పటికైనా గృహజ్యోతిలో జరుగుతున్న జాప్యాన్ని నివారించడానికి కలెక్టర్ చొరవ చూపాలని పలు పార్టీలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

- ఇచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్ కాలేదంటున్న అధికారులు
- రేషన్ కార్డుతో పాటు ఏదో ఒకటి గుర్తింపు కావాలని సూచన
- పట్టణాలలో అత్యధికంగా పెండింగ్
- ఆన్‌లైన్ కోసం తంటాలు పడుతున్న మద్యతరగతి కుటుంభాలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సంక్షేమ పథకాల అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం చేయక పోవడం వల్ల లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది డిసెంబరులో ప్రజాపాలన కింద గృహజ్యోతి, రైతుబరోసా, ఇందిరమ్మ తదితర పథకాల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించారు. అయితే వరసగా ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికలు రావడంతో పథకాల అమలు తాత్కాలికంగా వాయిదా పడింది. ఎలక్షన్లు ముగియడంతో పథకాల అమలుపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. అయితే పథకం అమలు విషయంలో విధివిధానాలు సరిగ్గా లేకపోవడం వల్ల లబ్దిదారుల ఎంపికలో అన్యాయం జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తులు వివిధ కారణాల చేత సగానికి పైగా ఆన్‌లైన్ కాలేదు. ఆన్‌లైన్ కోసం ఎంపీడీఓ , మున్సిపాల్టీ అధికారుల దగ్గరకు వెళ్లిన వినియోగ దారులకు చేదు అనుభవం ఎదురౌతుంది. కొంత మందికి 150 యూనిట్స్ విద్యుత్ తక్కువగా వాడినా.. జీరో బిల్ వర్తించడం లేదు. ఎందుకు జీరో బిల్ రావడం లేదని అధికారులను అడిగితే...మీ పేరు ఫీడ్ కాలేదు. అందుకే ఆన్‌లైన్‌లో రావడం లేదని జవాబు చెబుతున్నారు. ఇచ్చిన దరఖాస్తులో సగానికి పైగానే తిరస్కారానికి గురైనాయని తెలుస్తోంది. ఇంకా ప్రజాపాలనలో ఇవ్వని వారు సైతం నేటికీ దరఖాస్తులు చేసుకుంటున్నారు. రేషన్‌కార్డులు, ఆధార్ లింక్‌లేదన్న కారణాలు సైతం చూపి తిరస్కరిస్తున్నారు. ఇటువంటి సమస్యలపై కలెక్టర్ స్పందించి అందరికి గృహజ్యోతి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో 2,65, 248 మంది గ్రేడ్ 1 కింద విద్యుత్ వినియోగ దారులు ఉన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 1,93,506 మంది, నారాయణపేట 1,45,072 మంది, వనపర్తి జిల్లాలో 1,41,469 మంది, జోగులాంభ గద్వాల జిల్లాలో 1,33,457 మంది గృహజ్యోతి వినియోగ దారులు ఉన్నారు. వీరిలో ఇప్పటికీ సగం మందికి జీరో బిల్లు రావడం లేదు. దీంతో వినియోగ దారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మహబూబ్‌నగర్ మండలం రాంచంద్రాపూర్ గ్రామంలో గృహిణి ఎస్. జయమ్మ ప్రజాపాలనలో గృహజ్యోతి కోసం దరఖాస్తు చేసుకుంది. అయితే ఆరునెలలు కావస్తున్నా జీరో బిల్లు రావడం లేదు. దీంతో ఆమె భర్త లింగం గౌడ్ ఎంపీడీఓ కార్యాలయంకు పోయి చూడగా ఇంకా ఆన్‌లైన్ కాలేదని చెబుతున్నారు. ఇలాంటి కేసులు ఉమ్మడి జిల్లాలో లక్షల్లో ఉన్నాయి.

అర్హులయిన ప్రతి ఒకరికి గృహజ్యోతి అమలుకు కలెక్టర్ చొరవ చూపాలి

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం అమలులో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో ప్రతి ఒక వినియోగ దారుకు గృహ లక్ష్మి అందేలా చూడాలి. ఆరు నెలలు కావస్తున్నా..ఇంకా ఆన్‌లైన్ చేయకపోవడం ఏంటి ఎంఎల్‌సి ఎంపి ఎన్నికల సమయంలో కోడ్ వస్తే... ఆ సమయంలో ఆన్‌లైన్ పనులు చేసుకోవచ్చు కదా.. ఇప్పటికైనా అధికారులు స్పందించి వినియోగదారులకు ఇబ్బందుల తొలగేలా చర్యలు తీసుకోవాలి.

కిల్లె గోపాల్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మహబూబ్‌నగర్

ఇప్పటికీ జీరో బిల్లు రాలేదు

మేము ఆరు నెలల క్రితం డిసెంబరులలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నాం. అయినా.. ఆన్‌లైన్ ఇప్పటికీ కాలేదంటున్నారు. బిల్లు చెల్లించాలని విద్యుత్ అధికారులు వత్తిడి చేస్తున్నారు.

లింగమ్‌గౌడ్, రాంచంద్రాపూర్ మహబూబ్‌నగర్ మండలం

మాదగ్గర జీరో బిల్లులు పెండింగ్‌లో లేవు.

విద్యుత్ శాఖలో జీరో బిల్లులు పెండింగ్‌లో లేవు. లక్షా 43 వేల మంది దరఖాస్తులు చేసకుంటే... ఇప్పటి వరకు 98 వేల మందికి గృహ జ్యోతికింద జీరో బిల్లు వచ్చింది. ఎంపీడీఓ, మున్సిపాల్టీలు ఇచ్చే లిస్టుల ఆదారంగా జీరో బిల్లులు వేస్తున్నాం. ప్రభుత్వమే నిధులు ఇస్తుంటే మేము ఎందుకు పెండింగ్ పెడతాం. మాదగ్గరకు రాగానే జీరో బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఎస్‌సి, మహబూబ్‌నగర్

వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- హై స్కూల్లో సమావేశమైన కృష్ణ సాగర్ డిమాండ్

నవతెలంగాణ-జడ్చర్ల

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.జగన్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వ్యవసాయ కూలీలకు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అదేవిధంగా ఇల్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఇల్లు కట్టుకోవడానికి స్థలం ఉంటే రూ.5లక్షలు ఎస్సీ, ఎస్టీలకు రూ.6లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అదేవిధంగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల పెండింగ్ డబ్బులు మంజూరు చేయాలన్నారు. అనంతరం 14 మంది కార్యకర్తలతో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ యొక్క కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



ఇచ్చిన హామీలను అమలు చేయాలని అమలు చేయని యెడల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలను గ్రామ గ్రామాన ప్రజలను కూడగట్టి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యకర్తలు గోపెనర్సింలు, పోలా మోని వెంకటయ్య, జయ రాములు, యాదయ్య, బొడ్డుపల్లి నరసింహ, మల్లేష్, అనసూయ, బాలమణి, మాధవి పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి సొంత నిధుల నుండి పాఠశాలకు రూ.ఐదు లక్షలు

-ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోవడంలో మార్పు వాతావరణాన్ని తీసుకొచ్చింది. తీన్మార్ మల్లన్న మాత్రమేనని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అదేవిధంగా తీన్మార్ మల్లన్న ప్రతి ఒక్కరికి ఆదర్శం అయ్యాడన్నారు. ఆదివారం కొల్లాపూర్ మండల పరిధిలోని సోమశిల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మాజీ డీఎస్పీ మురళి స్మారకంగా మధ్యాహ్న భోజనశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు మారాలంటే ముందుగా పెద్దల, ప్రజా ప్రతినిధుల ఆలోచనలు మారాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసినప్పుడే విద్యార్థుల జీవితాలలో మార్పు వస్తుందన్నారు. చదువుకోవడం అంటే ఇంగ్లీష్ నేర్చుకోవడం, లెక్కలు, ఏబీసీడీలు రాయడం కాదన్నారు. సొంతంగా మనిషి తనను తాను సంస్కరించుకోవాలన్నారు. సమాజాన్ని సంస్కరించె విధంగా చూడాలన్నారు. ఒకప్పుడు అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదనేవారు. ఇప్పుడు అన్ని వ్యాపారలలో విద్యా ప్రధాన వ్యాపారంగా మారిందన్నారు. తెలంగాణ ఏర్పాటును కొత్తలో గత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పలు సూచనలు చేసినట్టు చెప్పారు. అప్పుడు పెడచెవి పెట్టి దిగిపోయే సమయంలో పాఠశాలలో టిఫిన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. అనంతరం సోమశిల ప్రభుత్వ పాఠశాలకు రూ.5లక్షలు సొంత నిధుల నుంచి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. తీన్మార్ మల్లన్నను మంత్రి జూపల్లి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడారు. నాకు విద్య చెప్పిన గురువులతో కలిసి శ్రీశైలం వెళ్లాను. అదే విధంగా అందరిని తీసుకోని సోమశిలలో లలిత సోమేశ్వర ఆలయంలో దర్శనానికి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనుకోకుండా ఈ పాఠశాల నుంచి ఆహ్వానం వచ్చిందన్నారు. తను 1997-98లో చదువుకున్న పాఠశాల తరఫున సోమశిల ప్రభుత్వ పాఠశాలకు రూ.పదివేలు ప్రకటించారు. విద్యార్థులంతా బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యతను ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఎక్సైజ్ పై అవగాహన కల్పిస్తూ పాఠాలు నిర్వహించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గ దశా, దిశ మార్చగల శక్తి కేవలం జూపల్లి కృష్ణారావుకు మాత్రమే ఉందన్నారు. ప్రజలు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రులలో జూపల్లి కృష్ణారావు ఎంతో మంచి వారన్నారు. ప్రజలకు ఎవరికి కష్టం వచ్చినా వెంటనే స్పందించే గుణం ఉందన్నారు. మంత్రి జూపల్లితో తీన్మార్ మల్లన్నకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కృష్ణ ప్రసాద్, సీఐ జగదీష్, గోవింద్ రెడ్డి, మాజీ సర్పంచ్ వదిలేటి, జవాన్ రమేష్ ముదిరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు సతీష్ గోరంట్ల, కొల్లాపూర్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం ముందు పేరుకుపోయిన చెత్తా చెదారం





నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు చెత్తా చెదారం పేరుకు పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయం ముందు చెత్తా చెదారం పేరుకు పోవడంతో ఆఫీసుకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయంలో సరిపోను సిబ్బంది లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఒకరు లీవ్‌లో ఉండటంతో మరొకరు సస్పెండ్ కావడంతో వీఆర్ఏల నుంచి వచ్చిన వారితో తీసుకుంటున్నట్లు తెలిసింది. కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నదని ఏ పనులు కావడం లేదని ప్రజలు తెలిపారు.

లాంగ్ లీవ్‌లో ఉన్నాను.

ఇటీవల ఒకత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సస్పెండ్ కావడంతో కాళీ ఏర్పడింది. మరొక ఇన్‌స్పెక్టర్ లాంగ్ లీవ్‌లో ఉండటంతో వీఆర్ఏల నుంచి వచ్చిన వారితో పనులు తీసుకుంటున్నట్లు తెలిపారు.

శ్రీనివాస్ రెడ్డి ,తహసిల్దార్

వెంటాడే వేదనలు

1.అర్ధరాత్రి గాఢాంధకార సమయంలో నా అంతరాత్మ నన్ను నిలదీస్తే
ప్రతినిత్యం నెమ్మదిగా మరణిస్తున్న నా అంతరాత్మ
ఇంకా శ్వాసిస్తుందేమో అన్న భ్రమలో నేనుంటాను
2.అత్యంత ఖరీదైన ఒకపూట భోజనం భారీబిల్లు
నన్ను సాదరంగా సాగనంపే 'వెయిటర్' నెలజీతానికి సమానమైతే
ఆ క్షణంలో నానుంచి నేనే దూరంగా జారుకుంటాను
అపుడు నాఅంతరాత్మ ఘోషిస్తూనే మరణశయ్యపై విశ్రమిస్తోంది
3.కూరగాయలమ్మే ఒక చిన్ని 'చోటు'
(బాలుడు) దీనస్థితి
చిరుమందహాసంతో అతడు ఆలు - టమాటల్ని విక్రయిస్తూంటే
అత్యంత భవ్యమైన అతని బాల్యం
పాఠశాలకు దూరమైందన్న వేదన నన్ను కృంగదీస్తే
నా నుంచి నేను దూరంగా వైదొలగుతాను
నా అంతరాత్మ నన్ను నిలువునా పీడిస్తూనే ఉంది
4.అత్యంత విలాసవంతమైన
దుస్తుల్ని ధరించిన నేను ధగధగా మెరుస్తూంటే
దయనీయస్థితిలో తన ఆత్మాభిమానాన్ని దాచుకున్న
ఒక దీనురాలు కనిపిస్తే
మరణానికి దగ్గరవుతున్న నా అంతరాత్మ
కిటికీల్ని తక్షణమే మూసేస్తాను
5.ఎప్పుడైతే అత్యంత ఖరీదైన వస్తువుల్ని
నా బిడ్డల కోసం కొంటానో
అర్థాకలితో ఆటబొమ్మలమ్ముతూ
దీనంగా విలపించే ఆచిన్నారుల దైన్యం నన్ను వికలంచేస్తే
వారితో నేను కొన్న బొమ్మలు నన్ను వెక్కిరించాయి
అయినా నా అంతరాత్మ ఇంకా చావకుండా శ్వాసిస్తూనే ఉంది.
6.అనారోగ్యం పాలైన మా పనిమనిషి
బడిని ఎగ్గొట్టి తన కూతుర్ని పనికి పంపిస్తే
ఆమె బడి అంతరాయానికి బాధపడ్డ నేను
ఆమెచే ఇంటి పనులన్నీ పూర్తి చేసే పొమ్మంటాను
ఇదొక తాత్కాలిక పరిణామమే
దీంతో నా అంతరాత్మ
ఇంకాస్త మృత్యువుకు చేరువవుతుంది
7.ఒక చిన్నారి బలాత్కారమో
ఒక చిన్నారి హత్యోదంతమో నన్ను దహిస్తే
దుఃఖాశ్రువుల్ని వర్షిస్తూనే
ఆమె నా బిడ్డ కాదుగదాయని
ఖిన్నుడైన నాముఖాన్ని నేను అద్దంలో చూసుకోలేక
అపుడూ నా అంతరాత్మ మరణానికి ఇంకాస్త చేరువౌతుంది
8.కులాల మతాల వర్గ వైషమ్యాల్లో
ప్రజలు ఘర్షణల్లో కొట్టుమిట్టాడుతుంటే
నా దేశం సర్వనాశనమైందని
అది అవినీతిమయ రాజకీయ నాయకుల అరాచకమేనని
నన్ను నేను ఊరడించుకుంటాను
నా బాధ్యత ఏమీ లేదాయని
నా అంతరాత్మ నన్ను ప్రశ్నిస్తే
అపుడూ నా అంతరాత్మ
ఇంకాస్త విలవిల్లాడుతూనే ఉంది
9.అందుకే .... అర్ధరాత్రి అంధకారంలో
నా అంతరాత్మ నన్ను నిలదీస్తుంది ఎన్ని దౌర్భాగ్య స్థితులెదురైనా
అది ఇంకా బతికే ఉందా? ఏమో!! నా అంతరాత్మ శోధన నుంచి
ఇక తప్పించుకోలేనని నా అంతరాత్మను నేనే
స్వహస్తాలచే ఖూనీ చేసి ఖననం చేస్తాను !
(సుప్రసిద్ధ న్యాయ కోవిదుడు శ్రీరామ్
జఠ్మలాని ఆంగ్ల కవితకు స్వేచ్ఛానువాదం)

లక్ష్మణ్ గౌడు
లుంబిని, మహబూబ్ నగర్
చరవాణి : 9704930509

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

ఆర్టీసీ డిపో ఎదుట నిరసన



నవతెలంగాణ వనపర్తి రూరల్

ఆర్టీసీలో 7373 మందికి పెన్షన్ రిజెక్ట్ చేసినందుకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం వనపర్తి ఆర్టీసీ డిపో ముందు ఎస్ డబ్ల్యూఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు . అదేవిధంగా పీఎఫ్ హైయర్ పెన్షన్లు లోపాలను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ వనపర్తి డిపో అధ్యక్షుడు జే వి స్వామి, డిపో కార్యదర్శి ఏ కృష్ణయ్య , కమిటీ సభ్యులు కే శ్రీనివాసులు , డ్రైవర్ , కండక్టర్ , మెకానికులు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం



నవతెలంగాణ - వనపర్తి

ఖిల్లా ఘనపూర్ మండలం మనజీపేట జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం 1993-94 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భాజ భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. వారికి విద్యానందించిన గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పూర్వఉపాధ్యాయులు విశ్వనాథం, రాములు, రఘున్నాథ్, అహ్మద్, పుల్లయ్య గౌడ్, శేఖరయ్య, బీ. కృష్ణయ్య, మన్నెపురెడ్డి, బుచ్చిలింగం, కొండన్న, కొండారెడ్డి, జంగయ్య, డీ. కృష్ణయ్య, కృష్ణయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

టీ 20 వరల్డ్ కప్ గెలవడంతో సంబురాలు

నవతెలంగాణ - పెబ్బేరు

టీ 20 వరల్డ్ కప్ ఇండియా టీం గెలుపొందడంతో క్రీడా అభిమానులు క్రీడాకారులు సంబురాలు జరుపుకున్నారు. శనివారం రాత్రి సౌత్ ఆఫ్రికా తో జరిగిన టి20 వరల్డ్ కప్ ఫైనల్ పోటీల్లో ఇండియా టీం విజయం సాధించడంతో అర్ధరాత్రి క్రీడాభిమానులు పెబ్బేరు పట్టణంలో బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. భారతదేశం గర్వించేలా ఇండియా టీం సభ్యులు సమిష్టిగా రాణించి వరల్డ్ కప్ సాధించారని, ఈ గెలుపుతో భారతదేశం గర్వపడుతుందని క్రీడాకారులు, క్రీడ అభిమానులు అన్నారు. పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు సైతం ఆనందం వ్యక్తం చేశారు.

జులై 2 న ఎంపీటీసీల వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తున్నందున వీడ్కోలు సమావేశాన్ని జులై 2వ తేదీన ఉదయం 11 గంటలకు మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఇచ్చారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ప్రజాప్రతినిధులు , అధికారులు, శ్రేయోభిలాషులు హాజరుకావాలని కోరారు.

జూలై 6 న మెగా జాబ్ మేళా

వనపర్తి - నవతెలంగాణ

నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఈ నెల 6న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్, లాయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (గ్రీన్ ల్యాండ్స్) సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా చేపట్టనున్నట్లు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ తెలిపారు. జాబ్ మేళాలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలతో పాటు ఇతర పేరొందిన సంస్థలు పాల్గొని వివిధ రకాల ఉద్యోగులను నియమించుకొనున్నట్లు వెల్లడించారు. 10వ తరగతి నుంచి బీటెక్, ఎంబీఏ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత కల నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18-35 సంవత్సరాల్లోపు వారు అర్హులన్నారు. జాబ్ మేళాలో 50 సంస్థలు పాల్గొని 4 వేల ఉద్యోగాలను భర్తీ చేసుకుంటాయని వారు తెలిపారు. ఈ జాబ్ మేళా రాణిగంజ్ గుజరాతి హై స్కూల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. రిజిస్ట్రేషన్ వివరాలు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్‌లో పోస్ట్ చేయబడును. సందేహాల నివృత్తి కొరకు 9542433427 ను సంప్రదించాలని కోరారు.

ఉద్యమకారుడికి ఘన నివాళులు.



నవతెలంగాణ- అమరచింత

తెలంగాణ రాష్ట్రంలో సాయిచంద్ లేని లోటు తీరనిదని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. వేద సాయి చంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా అమరచింత మండల కేంద్రంలోని ఆయన నివాసంలో చిత్రపటానికి ప్రథమ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధనకై గళాన్ని వినిపించిన ఉద్యమకారుడు సాయి చంద్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరిచారన్నారు. బడుగు బలహీన వర్గాల కృషికి ఎంతో తోడ్పాటు కల్పించిన ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆటలతో పాటలతో అలరించిన కళా వైభవం నేడు మూగబోవడం జీర్ణించుకోలేనిదని అన్నారు. అనంతరం ఆయన తండ్రి వెంకట్రాములును ఓదార్చి ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మదనాపురం అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,మాజీ డైరెక్టర్ దేశీ వెంకటేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలు అందరికీ అందిస్తున్నాం

నవతెలంగాణతో డాక్టర్ భవాని రెడ్డి

నవతెలంగాణ మదనాపురం



మండలంలోని ప్రజలందరికీ వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నామని మదనాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి డాక్టర్ భవాని రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాలపు సీజన్లో ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా అనేక జాగ్రత్తలను తమ సిబ్బందితో ప్రజలకు అవగాహన కల్పిస్తూ చికిత్సలు చేపడుతున్నామన్నారు. టీబీ వ్యాధి గ్రస్తులకు పౌష్టిక ఆహారాన్ని, మందులను అందిస్తున్నామని వెల్లడించారు . ఆస్పత్రిలో సాధారణ కాన్పులు చేసేందుకు కృషి చేస్తూ ఎంతో మందికి డెలివరీలు నిర్వహించామన్నారు. ఇబ్బందులు వస్తె జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించామని గుర్తు చేశారు. ఎప్పటికప్పుడు మందుల వివరాలను జిల్లా అధికారులకు తెలుపుతూ రోగులకు కావాల్సిన మందుల సామాగ్రిని తెప్పించి అందజేస్తున్నమన్నారు. మండలంలోని ప్రతి గ్రామ ప్రజలకు ఏఎన్ఎంల అధ్వర్యంలో ఆశా కార్యకర్తలు దగ్గరుండి వైద్య సేవలు చేస్తున్నారని కొనియాడారు. అందరి సహకారంతో జిల్లాలో మదనాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆసుపత్రి ముందడుగులో ఉండటం చాలా ఆనందంగా ఉందని, అందుకు సహకరిస్తున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపి వైద్య అధికారులు,డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణలో విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని దయానంద్ అన్నారు. ఒలంపిక్స్ లో 30కి పైగా క్రీడలకు అర్హత ఉందని ఆ క్రీడలకు గాను క్రీడాకారులు కొన్ని సంవత్సరాల నుంచి కటోర శిక్షణ తో క్రీడల్లో పాల్గొని భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాలకు తెలియజేసేదే క్రీడలను క్రీడలలో పాల్గొనడంతో శారీరకంగా మానసికంగా సాంఘికంగా అభివృద్ధి చెందుతారన్నారు. క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ను కేటాయించాలని వనపర్తి పట్టణంలో ఉన్న రెండు ఇండోర్ స్టేడియాలు రాష్ట్ర హాకీ అకాడమీ ఉన్నాయని వాటిని ఉన్నతంగా వాడుకుంటే చాలా మంది క్రీడాకారులకు ఉపయోగపడుతుందని, రాబోయే ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారులు అధిక స్థాయిలో పాల్గొనేలా ప్రణాళికతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వనపర్తి హాకీకి పుట్టినిల్లు అని హాకీ అసోసియేషన్ ద్వారా జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారులు వందమంది పైగా ఉన్నారని అన్నారు. వనపర్తిలో ఆస్ట్రోటర్స్ లేక హాకీ క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారని, ఆస్ట్రోటర్స్ ఉంటే ఇంటర్నేషనల్ హాకీ టోర్నమెంట్లో పాల్గొనే నైపుణ్యం వనపర్తి హాకీ క్రీడాకారులకు ఉంటుందని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలకు కూడా సముచిత స్థానం కల్పించాలని కోరారు.

కేఎల్ ఐ అసంపూర్తి పనులను వేగవంతం చేయాలి

- సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.
- మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలంటే అవగాహన నిబద్ధత కృషి అవసరమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం పెద్దకొత్తపల్లి, పెద కార్పాముల గ్రామాల మధ్య నిర్మించిన కే ఎల్ ఐ కాల్వను ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ,డిప్యూటీ ఇంజనీర్ తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం కే ఎల్ ఐ కాల్వపనుల మ్యాపును పరిశీలించి అసంపూర్తిగా నిలిచిపోయిన పనులకు ప్రణాళికలు తయారు చేయాలని, అలాగే పనులు వేగవంతంగా చేయడానికి కృషి చేయాలని వారికి సూచించారు. అనంతరం పెద్ద కార్పాముల గ్రామంలోని రైతు వేదిక లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థత, రైతుల పట్ల వారికున్న ప్రేమ కాలవలను చూస్తే తెలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో కేఎల్ఐ పనులు పూర్తి చేయకపోవడంతో కాలువలలో జమ్మూ పెరిగిందని, కాల్వను పూర్తిచేస్తే సాగునీరు అంది రైతుల పొలాలు సస్యశ్యా లంగా పచ్చని పైర్లతో ఉండేవని , గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సాగునీరు అందలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నిరంతర ప్రక్రియల నెరవేరుస్తుందని అన్నారు. నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్ల కోసం 4500 ఇండ్లను కేటాయించారని , వాటిని నిరుపేదలైన వారికి ఇవ్వడం జరుగుతుందని, అందుకోసం నిరుపేదలైన వారిని గ్రామ ంలోని వారందరూ పార్టీలకతీతంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజా పాలనలో ప్రజలకు మార్పు కన పడాలని అందుకోసం నీతి, నిజాయితీగా ప్రతి పనిని నిబద్ధత తో చేయాలని సూచించారు. గ్రామాలలోని ప్రజలందరూ నాకు ఓట్లు వేసి గెలిపించారని ,అందుకోసం నేను మీకు రుణపడి ఉన్నానని, మీ రుణం తీర్చుకోవడానికి గ్రామాలలో ఎలాంటి పంచాయతీలు, గొడవలు పెట్టుకోకుండా గ్రామాలకు ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మధ్య దళారీలను నమ్మవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుచి వచ్చే పథకాలు అందించేందుకు కృషి చేస్తాన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య ఎంపీటీసీలు రవికుమార్, ఆంజనేయులు మాజీ సర్పంచులు సత్యం, చిన్నయ్య , నాగమ్మ కురుమయ్య, రామ్ లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రావు, మేకల చంద్రయ్య, ముచ్చపోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.





మైసమ్మ దేవత ఆలయాన్ని టూరిజం చేస్తా

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని నాయనోని పల్లి శివారులో వెలసిన మైసమ్మ దేవతను ఆదివారం ఎక్సైజ్ ,పర్యటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన్ని మైసమ్మ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్, ఈవో రామేశ్వర శర్మ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం మైసమ్మ దేవతను దర్శించుకోవడానికి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారని, ఇట్టి మైసమ్మ దేవత ఆవరణ లో టూరిజాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మైసమ్మ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ఈవో రామేశ్వర శర్మ, ఆలయ సిబ్బంది, దేవాలయ కమిటీ సభ్యులు, పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

- మంత్రి జూపల్లి కృష్ణారావు

సీపీఐ(ఎం రాజకీయ శిక్షణ తరగతులు





నవతెలంగాణ వనపర్తి రూరల్

సీపీఐ(ఎం) పార్టీ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు పట్టణ కార్యదర్శి డీ కురుమయ్య అధ్యక్షతన జరిగాయి. ఈ శిక్షణ తరగతులలో వర్తమాన రాజకీయాలు అనే అంశంపై సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పాల్గొని ఆయన మాట్లాడుతూ బీజేపీకి సీట్లు తగ్గిన సొంత బలం లేకపోయినా ఇప్పటికీ కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలను నేటికీ అనుసరిస్తున్నదని అన్నారు. పార్లమెంటులో 1975లో జరిగిన అత్యవసర పరిస్థితి, ఎమర్జెన్సీ గురించి గుర్తు చేస్తుందని అన్నారు. 2014 నుంచి బీజేపీ ఎన్డీఏ కూటమి పరిపాలన అంతా అప్రకటిత ఎమర్జెన్సీ కదా అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, రైతులకు మద్దతు ధరకు చట్టం చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమి బలం పెరిగిందని ఎన్డీఏ ఆటలు సాగవని అన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర సీపీఐ(ఎం) విశిష్టత అనే అంశంపై మాట్లాడారు, 1920లో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ మొట్టమొదటిసారిగా 1921లో సంపూర్ణ స్వతంత్రం కావాలని , దున్నేవానికి భూమి పంచాలని, కుల వివక్ష అంతం చేయాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ ప్రారంభం నుంచి అనేక నిర్బంధాలను తట్టుకొని స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక త్యాగాలు చేసి పనిచేశారని, 1922లో పేషావర్ కుట్ర కేసు, 1924లో కాన్పూర్ కుట్ర కేసు, 1929లో మీరట్ కుట్ర కేసులు బనాయించాలని ఎన్ని నిర్బంధాలు పెట్టిన పార్టీ పై నిషేధం పెట్టిన అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిందని అన్నారు. తెలంగాణలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని 10 లక్షల ఎకరాల భూములు పంచారని, 3000 గ్రామాలు గ్రామ రాజ్యాలు నిర్మించాలని, 4000 వీరులు ప్రాణ త్యాగాలు చేశారని, నాటి నుంచి ఇప్పటి వరకు సీపీఐ(ఎం) పార్టీ ఒక సూత్రబద వైఖరితో శాస్త్రీయ సోషలిస్టు సిద్ధాంతాన్ని అమలు చేస్తూ ముందుకు పోతున్నదని అన్నారు. అతివాదం, మితవాదం పెడదోలు ఎదుర్కొని ఉద్యమం విస్తరిస్తున్నదని వివరించారు. ఈ క్లాసులలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ నాయకులు గంధం మదన్, గట్టయ్య ,నందిమల్ల రాములు, జీ. బాలస్వామి, రాబర్ట్ ,మన్యం, గొర్ల భాస్కర్, విజయ్ కుమార్, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీ కుటుంబాన్ని ఆదుకోవాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యా నాయక్



నవతెలంగాణ - పానగల్

ఉపాధి కూలీలను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఉపాధి పనిలో పనిచేస్తూ పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో గిరిజన మహిళ తులసి మృతి చెందిన సంఘటన తెలిసిన వెంటనే తెలంగాణ గిరిజన సంఘం బృందం ఆ తండాను సందర్శిం చారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలు ప్రభుత్వ పరంగా ఆదు కోవాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది గిరిజల్లు గ్రామాలు ఉపాధి లేక వలస బాటలో పడుతున్నారన్నారు. ఉపాధి పనిలో ఇలాంటి వసతులు కల్పించడం లేదని , ఉపాధి చట్టాలు పకడ్బందీగా అమలు చేయడం లేదని, ఫలితంగానే చాలామంది కూలీలకు పనులు లేక ఇతర ప్రాంతాలకు గిరిజన బిడ్డలు వలస వెళ్తున్నారన్నారు . గిరిజన కార్పొరేషన్ ఎలాంటి రుణ సౌకర్యం కల్పించడం లేదని, ఉపాధి దొరకడం లేదని, ఫలితంగానే వలస బాట పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఉపాధి హామీలు లో మృతి చెందిన నిరుపేద ఉపాధి కూలీ తులసిమ్మ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా పది లక్షలతో పాటు ఇల్లు అన్ని వస్తువులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాంతమ్మ గిరిజన సంఘం జిల్లా నాయకులు ఆరు బాలు నాయక్ , ఏం బాబు నాయక్ , సింగిల్ విండో డైరెక్టర్ బిలియ నాయక్ , మహిళా సంఘం సభ్యులు చిట్టెమ్మ,ఆర్.కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల పర్యవేక్షణ లేకా.. అధ్వానంగా బీసీ బాలికల హాస్టల్

- కుల వివక్షత జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

నవ తెలంగాణ - ఉండవల్లి

ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టళ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. ఆదివారం మానవపాడు మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్ సందర్శించి అక్కడ విద్యార్థులకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాలు రుచికరంగా లేకపోవడంతో ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ పాటించాలని, మెనూ ప్రకారం నాణ్యతమైన భోజనాలు ఉండాలన్నారు. విద్యార్థులకు సమస్యలు హాస్టల్లోని సమస్యలు అడిగి తెలుసుకుని, ఉన్నతాధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ లోని విద్యార్థులతో పనులు చేయించడం సమంజసం కాదన్నారు. కొత్తగా వచ్చిన విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు వెంటనే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.



ఖరీఫ్ సీజన్ కి రైతులకు రైతు భరోసా అందించండి..

- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి , రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి..



నవ తెలంగాణ - వెల్దండ

ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసాను అందజేసి వారి వ్యవసాయ అవసరాలను తీర్చాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి , రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు వస్తున్న ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా అందించలేకపోతుందని ఆరోపించారు. మాయమాటలు చెప్పి , మోసపు వాగ్దానాలు చేసి గద్దెనిక్కి హామీలు అమలు చేయడంలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తూ పబ్బం గడుపుతుందన్నారు. రెండు లక్షల రుణాలు కలిగిన రైతుల జాబితాను మండలాల వారీగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ సత్యం, మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి , వెంకటయ్య గౌడ్, మధుసూదన్ రెడ్డి, శేఖర్, కొండల్ యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీనివాసుకు మాజీమంత్రి అభినందినలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ గా నియమితులైన శ్రీనివాసులు శెట్టి ని వనపర్తి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు. భారత బ్యాంకింగ్ దిగ్గజమైన స్టేట్ బ్యాంక్ ఇండియాకు నూతన చైర్మన్గా తెలంగాణకు చెందిన ఎస్బీఐ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్న చెల్లా శ్రీనివాసులు శెట్టిని చైర్మన్ గా, ఆర్థిక సేవల సంస్థ బ్యూరో సిఫారసు చేయడం సంతోషకర పరిణామం అని మాజీ మంత్రి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని మానవపాడు మండలంలోని పెద్ద పోతులపాడుకు చెందిన ఆయన ఎస్బీఐ చైర్మన్ గా కావడం తెలంగాణకు ఉమ్మడి పాలమూరుకు గర్వకారణమని అన్నారు. మాజీమంత్రి వ్యక్తిగతంగా ఆయనకు అభినందించారు.

రైతుల ఆలోచన మేరకే రైతు భరోసా

- జిల్లా సహకార సంఘం అధికారి రఘునందన్ రావు..

నవ తెలంగాణ - వెల్దండ

రాష్ట్రంలోని రైతులందరి ఆలోచనల మేరకే రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం రైతు భరోసా అమలుపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నామని జిల్లా సహకార సంఘం అధికారి రఘునందన్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని సింగిల్ విండో కార్యాలయంలో మహాజనసభ సమావేశం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ ఉడతల భాస్కర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించి రైతుల నుంచి రైతు భరోసా పథకం అమలుపై సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల రైతులు తమ తమ అభిప్రాయాలను సమావేశంలో వెల్లడించారు. రైతు భరోసా పథకం అమలు నిర్ణీత ఎకరాలకు , నిర్ణీత సమయానికి డబ్బులు జమయ్యే విధంగా అధికారులు రాష్ట్రస్థాయి అధికారులకు నివేదిక అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు , మట్ట వెంకటయ్య గౌడ్, శేఖర్, శ్రీధర్ రెడ్డి, నరేష్ , నిరంజన్ , జంగయ్య యాదవ్, ఎంపీటీసీ మోతి లాల్ నాయక్ , మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, రైతులు పర్వత్ రెడ్డి , కొండల్ యాదవ్ , ఏతఓలు సురేష్ గౌడ్, గణేష్ , అనిత, పాల్గొన్నారు.

